# వేంపల్లెలో యువకుడు దారుణహత్య



**వేంపల్లె, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

వేంపల్లెలో తమ్మిశెట్టి విజయ్‌కుమార్ (20) అనే యువకుడు సోమవారం అర్ధరాత్రి దారుణహత్యకు గురయ్యాడు. పోలీసుల కథనం మేరకు వివరాల్లోకి వెళ్తే.. వేంపల్లె పట్టణం ప్రియాతోటకు చెందిన రాము, లక్ష్మిదేవిల దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్దకుమారుడు వినయ్ కుమార్, చిన్నకుమారుడు విజయ్‌కుమార్‌లు ఉన్నారు. హత్యకు గురైన విజయ్‌కుమార్ ఏడు నెలల కిందట అలిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన లక్ష్మి ప్రసన్నతో వివాహం జరిగింది. వృత్తిరీత్యా ఫ్లోరింగ్ పని చేసుకుంటూ జీవిస్తున్న విజయ్‌కుమార్ మంగళవారం తెల్లవారుజామున పాములూరు గుట్ట సమీపంలోని నాగులకట్ట వద్ద హత్యకు గురయ్యాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వేంపల్లె సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై తిరుపాల్‌నాయక్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని హత్యకు గల కారణాలపై ఆరా తీశారు. గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి శవానికి పెట్రోల్‌పోసి నిప్పు పెట్టారని తండ్రి రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 22 ఫిబ్రవరి 2023


# ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌కు గాయాలు



**సిద్దవటం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

సిద్దవటం మండలం అటవీశాఖ కార్యా లయంలో బీట్ ఆఫీసర్‌గా పని చేస్తున్న రాజ శేఖర్‌రెడ్డి అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ హైమావతి మంగళవారం మధ్యాహ్నం విధులు నిమిత్తం సిద్దవటం నుంచి సాబ్‌బాయి అటవీ ప్రాంతానికి ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా సిద్దవటం - బద్వేలు రహదారి కమ్మపాలెం వద్ద ఒక్క సారిగా ముళ్ల పొదల నుంచి యనుములు మంద బైక్‌పై పడి ద్విచక్ర వాహనాన్ని ఈడ్చుకుంటూ వెళ్లడంతో అందులో ఉన్న రాజశేఖర్‌రెడ్డి తల, శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. హైమావతికి స్వల్ప గాయాలయ్యాయి. సమా చారం తెలుసుకున్న ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్, డిప్యూటీ రేంజ్ అధికారి ఓబులేసులు ప్రమాద స్థలానికి చేరుకొని గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం సిద్దవటం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించి చికిత్స అందించారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాజశేఖర్‌రెడ్డిని మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో రిమ్స్‌కు తరలించినట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ తెలిపారు. పశువుల కాపరులు పశువులను హైవే రోడ్లపై వదిలేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# గంగమ్మ జాతర జన జాతర



**-తల్లీ అనుగ్రహించమ్మ అనంతపురం గంగమ్మ తల్లీ -గంగమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు**

**-సీమ నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు -అమ్మ వారికి పట్టువస్త్రాలు సమర్పించిన కడప నగర మేయర్ సురేష్ బాబు**

**- సంతానం కోసం భారీ ఎత్తున వరపడిన మహిళలు -ప్రత్యేక అకర్శనగా ఎద్దుల బండి,చాందీని,**







సంతానం కోసం వరపడి మొక్కలు తీర్చుకుంటున్న మహిళలు, పట్టువస్త్రాలు సమర్పింస్తున్న కడప మేయర్ సురేష్ బాబు తదితరులు, ఎండ్ల పందాలను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

రాయలసీమలో ప్రసిద్దిగాంచిన లక్కిరెడ్డిపల్లె మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ జాతర భక్త జన సంద్రంగా సాగింది, మంగళవారం నిండు తిరుణాల ఘనంగా జరిగింది. జాతరకు జిల్లా నుంచే కాకుండా రాయలసీమ, తెలంగాణ, కర్నాటక,తమిళనాడు నలుమూలల నుంచి భక్తులు పోటెత్తారు. అమ్మవారికి పుట్టినిల్లు అయిన లక్కిరెడ్డిపల్లె మండలం కూర్నుతల పంచాయితీ చాగులగుట్టపల్లె నుంచి సోమవారం తెల్లవారుజామున చాగులగుట్టపల్లె నుంచి అమ్మవారి చెల్లెలు అయిన కుర్నూతల గంగమ్మను భారీ ఊరేగింపు మేళతాళాల నడుమ అనంతపురం గ్రామంలోని ప్రధాన ఆలయానికి మంగళవారం ఉదయం 7 గంటలకు చేరుకుంది. భారీ ఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ యేడాది ఆదిమూలం చిన్నప్ప వంశీయులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం గౌడ్ (ఈడిగ) వర్గానికి చేందిన వారు కల్లుముంతలతో పూజలు చేసి అమ్మవారిని ఆలయంలోకి ప్రవేశింపజేశారు. అనంతరం అలయం నుందు ఉదయం 5గంటల నుండి మహిళలు సంతానం కోసం దాదాపు వరపడ్డారు. వరపడిన మహిళలకు సిద్దుల ఆన్నం ప్రసాదమును ప్రతి ఏడాది చౌటపల్లె గ్రామం వాసులు అయిన రామయ్యగారి రెడ్డప్పరెడ్డి కుటుంబీకులు ఆమ్మవారి సిద్దుల ప్రసాదం తయారు చేసి అనంతరం గంగమ్మ తల్లీకి పూజాలు చేసి అమ్మవారికి నైవేద్యం పెట్టిన తరువాత వరబడిన మహిళలకు సిద్దుల ప్రసాదాన్ని పంచి పెట్టారు.

**ప్రత్యేక అలంకరణలో అమ్మవారి దర్శనం**

జాతర సందర్బంగా గంగమ్మ తల్లీని ప్రత్యేకపూలతో దాతల సహకారంతో అమ్మవారిని ప్రత్యేకంగా అలకరించారు అలయ ఈవో రవీంద్ర రాజు,అలయ చేర్మన్ సామల నరసింహ రెడ్డిఅలయంలో ప్రతేక్యంగా శద్ధ వహించారు. అమ్మవారి అలంకరణ పై ప్రత్యేక శద్ధ వహించి చూడడానికి అద్భుతంగా అలంకరించారు,

**-భారీగా బోనాలు సమర్పణ:**

ఈఏడాది వర్షాలు బాగా కురవడంతో పంటలు చేతికి అంది గంగమ్మ జాతర భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. మొక్కుబడులు సమర్పించేందుకు రాయలసీమ జిల్లాల నలుమూలల నుంచి జాతరకు చేరుకున్న భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆలయం ఎదుట వేలాదిగా మేకపోతులు, పొట్టెళ్ళు, కోళ్ళను మెక్కులు ఇచ్చారు.

**-జాతరలో సిరిమానోత్సవం:**

గంగమ్మ జాతరలో సిరిమానోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కోరికలు తీరిన భక్తులు పెద్ద ఎత్తున చాందినీలు,టె ంకాయ బండ్లు కట్టి మొక్కులు తీర్చుకున్నారు. వీరబల్లి మండలం పుత్తవాండ్లపల్లె గ్రామం నుండి ప్రతి ఏడాది విఆర్ వెంకట్రామి రెడ్డి కు ంటుంబ సభ్యులు కుంకుమ బండిని ఈఏడాది కూడా రావడంతో భక్తులను కనువిందు చేసింది భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో జాతర జనసంద్రంగా మారింది.

**-పట్టువస్త్రాలు సమర్పించిన ప్రముఖులు:**

అనంతపురం గంగమ్మ జాతరను పురష్కరించుకుని గంగమ్మ తల్లికి గడికోట కుటుంబసభ్యులు ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా, ఎమ్మెల్సీ రామచంద్రయ్య, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, అన్నమయ్య జిల్లా కలెక్టర్ సతీమణి, పలువురు పట్టువస్త్రాలు తీసుకొచ్చారు. వీరికి ఆలయ ఈవో రవీంద్ర రాజు,అలయ చెర్మన్ నరసింహరెడ్డిలు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారికి ప్రతేక్య పూజాల అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

**సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా బండలాగుడు పోటీలు నిర్వహించడం అభినందనీయం**

**- ఎద్దుల బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఎద్దుల బండలాగుడు పోటీలను నిర్వహిస్తుండడం అభినందనీయమని వైఎస్ఆర్ సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. లక్కిరెడ్డిపల్లె అనంతపురం గంగమ్మ జాతర సందర్భంగా నిర్వహించిన ఎడ్ల బండలాగుడు పోటీలను ఎంపీపీ సుదర్శన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. జాతరకు వచ్చిన భక్తులు ఆనందోత్సాహాల మధ్య బండలాగుడు పోటీలను తిలకించారు. మొదటి బహుమతి శిద్దారెడ్డి గారి నాగసుబ్బాంరెడ్డి, ద్వితీయ బహుమతి పుత్త నాగ సుబ్బారెడ్డి, తృతీయ బహుమతి పుత్తా వెంకట సుబ్బారెడ్డి, 4వ బహుమతి శృతి ప్రియ, 5వ బహుమతి దేవపూజితల ఎడ్లకు ఎమ్మెల్యే, దేవస్థానం ఛైర్మన్ నరసింహారెడ్డి కానాల గంగిరెడ్డిలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వెంకట నారాయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ ఛైర్మన్ నరసింహారెడ్డి, ఎంపీటీసీ శంకర్ నాయుడు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**జాతరలో సాంస్కృతిక కార్యక్రమాలు :**

గంగమ్మ జాతరపురష్కరించుకుని యువకులుకు రేలారే రేలా, జబర్దస్, చెక్కభజన వంటి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. సోమరాత్రి సాసవల చిన్నమ్మ నాటకం, హరికథ, చెక్కభజన, చాందినీబండ్లు పలువురికి ఆకట్టుకున్నాయి. తుమ్మల హరినాద్, మహదేవా అద్వర్యంలో సాంస్కృక కార్యక్రమాలు నిర్విహించారు

**గంగమ్మ జాతరలో భారీ బందోబస్తు :**

జాతరకు ఈఏడాది పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో ఎస్పీ హర్షవర్ధన్ రాజు ప్రత్యేకంగా బందోబస్తు నిర్వహించారు. జాతరకు వచ్చిన భక్తులకు అయ్యప్పస్వామి సేవా సమితి, మానవత సేవ స్వచ్ఛంద సేవ సంఘాలు జాతరకు వచ్చిన భక్తులకు మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.





అమ్మవారి పల్లకి మోస్తున్న భక్తులు, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్శిస్తున్న దృశ్యం

# అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలు తప్పక పాటించాలి

## పట్టభద్రులు, ఉపాధ్యా ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

## కలెక్టర్ గిరీష పిఎస్

**రాయచోటి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**



జిల్లాలోని అధికారులు అందరూ ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) నిబంధనలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సమావేశం నిర్వహించారు., ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన రోజు నుంచీ జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని ప్రభుత్వ కార్యాలయాలలో బ్యానర్లు, ప్లాస్టిక్ ఫ్లెక్సీలు ఓటర్లను ప్రభావితం చేసే ఎటువంటి పోస్టర్లు ఉండకూడదన్నారు. ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో సాగేందుకు ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను, సూచనలను తప్పక పాటించాలన్నారు. ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ దృష్టిలో ఉంచుకొని పనిచేయాలన్నారు. మార్చి 13వ తేదీన జరగనున్న ఎన్నికల కోసం జిల్లాలోని పోలింగ్ స్టేషన్లలో అన్ని వసతులు ఉండేటట్టు చూడాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ కు పోలింగ్ నెంబరు తప్పక రాయాలన్నారు. బ్యాలెట్ బాక్సులు అవసరం మేరకు సిద్ధంగా ఉంచుకోని పోలింగ్ మెటీరియల్ సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వివిధ పార్టీల అభ్యర్థులు కుల, మత, ప్రాంతీయపరమైన విద్వేషాలు రెచ్చగొట్టేలా రాజకీయనేతలు ప్రవర్తించకూడదన్నారు. రాజకీయ ప్రకటనల ద్వారా కుల, మతపరమైన అభ్యర్థనలు చేయకూడదన్నారు. మసీదులు, చర్చిలు, దేవాలయాలు, ఇతర ప్రార్థన స్థలాల్లో ఎన్నికల ప్రచారం చేయకూడదన్నారు. పోలింగ్ స్టేషన్‌కు ఓటర్లను తీసుకురావడం, తిరిగి తీసుకువెళ్లడం వంటివి నిషిద్ధమన్నారు. అనుమతి లేకుండా బ్యానర్లు కట్టడం, గోడలపై నినాదాలు రాయడం, పోస్టర్లు అతికించడం నిషిద్ధమన్నారు. జిల్లాలోని అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పట్టబదులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించి అన్నమయ్య జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి ఆర్డీవో రంగస్వామి, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్ లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ షాపింగ్ లిమిటెడ్ పేరిట మోసం

## - లక్కీడ్రా పేరిట సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - ప్రజలకు జిల్లా ఎస్పీ అన్బురాజన్ సూచన

**కడప క్రైం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

మీకు ఆన్‌లైన్ షాపింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే పేరుతో ఇంటికి ఏదైనా కొరియర్ పోస్టు వచ్చి మీ ఫోన్ నంబరు లక్కీ డ్రాలో ఎంపికైంది. మీరు బహుమతిగా ఒక కారు గెలుచుకున్నారని వచ్చిందా మీరు దానిని నమ్మి అందులో ఉన్న హెల్ప్ లైన్ నంబరుకు సంప్రదిస్తున్నారా అయితే మీరు సైబర్ నేరగాళ్ల బారిన పడే అవకాశం ఉంది. అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సూచించారు. మంగళవారం జిల్లా ఎస్పీ పత్రికా ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ఈ తరహా మోసాలు జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని బాధితులెవరైనా ఉంటే సమీప పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ తెలిపారు. మొబైల్‌కు వచ్చే అపరిచితుల మెసేజ్‌లను, లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. బ్యాంక్ ఖాతాతో పాటు ఇతర విలువైన వ్యక్తిగత సమాచారాన్ని ఎవ్వరితో షేర్ చేయవద్దని తెలిపారు.

**లక్కీ డ్రా పేరిట మోసం చేస్తారిలా..**

ఈ తరహా మోసంలో మొదటగా సైబర్ నేరగాళ్లు మీ ఇంటికి కొరియల్ పోస్టు పంపించి మీరు ఒక బహుమతి గెలుచుకున్నారు. మీరు ఏ బహుమతిని గెలుచుకున్నారో



తెలుసుకోవడం కోసం ఈ స్క్రాచ్‌కార్డును స్క్రాచ్ చేయమని ఉంటుంది. మీరు మీ స్క్రాచ్ చేయగా అందులో మీకు బహుమతిగా ఒక కారు లాటరీ తగిలిందని, దానిని పొందడానికి మీరు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు అంటూ ఉంటుంది. మీరు ఆ నంబరును సంప్రదించినట్లయితే రిజిస్ట్రేషన్ ఫీజు, ప్రాసెసింగ్ ఫీజు, డెలివరీ ఛార్జీలని కొంత నగదు మొత్తాలను కట్టమంటారు. వాటిని కట్టిన తరువాత సైబర్ నేరగాళ్లు మొబైల్ స్విచ్‌ఆఫ్ చేసుకొని సైబర్ మోసాలకు పాల్పడుతుంటారు. కావునా ఇలాంటి వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏమనా సమస్యలు, సందేహాలుంటే స్థానిక పోలీసు స్టేషన్‌లో కానీ, నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సీఆర్‌పీ)లో లేదా సైబర్ క్రైం హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబరు 1930కి ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అన్బురాజన్ తెలిపారు.

# ధర తగ్గిన కేపీ ఉల్లి

## - ఆందోళనలో రైతులు

## - రూ.12వేల నుంచి రూ.2500 పడిపోయిన ఉల్లి ధర





**దువ్వూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

విదేశాలకు ఎగుమతి చేసే కృష్ణాపురం ఉల్లి గడ్డలు(కేపీ ఉల్లి) ధర పూర్తిగా తగ్గిపోవడంతో కేపీ ఉల్లి సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఖరీఫ్ సీజన్‌లో దువ్వూరు మండలంలో సుమారు 3వేల ఎకరాల్లో కేపీ ఉల్లిని సాగు చేశారు. ఈ పంటకు ఎక్కువగా విదేశాల్లో డిమాండ్ ఉంటుంది. జనవరి మొదటి వారం నుంచి కేపీ ఉల్లి దిగుబడులు రాసాయి. మొదట్లో వంద కేజీల ధర రూ.8వేల నుంచి రూ.10వేల వరకు, అనంతరం రూ.12 వేల వరకు చేరింది. అంచెలంచెలుగా పెరిగిన కేపీ ఉల్లి ధరలు రైతుల్లో ఆశలు నింపాయి. గత వారం రోజులుగా రూ.12వేల నుంచి వ్యాపారస్థులు రూ.8వేలు తగ్గించారు. 2 రోజుల క్రితం వంద కేజీల బస్తాను రూ.4వేలకు కొనుగోలు చేశారు. మంగళవారం క్వింటాళు ధర రూ.2500కు పడిపోవడంతో ఇంకా అమ్ముకోఎని రైతులు దిగాలు చెందుతున్నారు. కేపీ ఉల్లిని దువ్వూరు మండలంలోని నీలాపురం, మదిరేపల్లె, చిన్నసింగనపల్లె తదితర గ్రామాల్లో ఎక్కువ. అలాగే మైదుకూరు, కలసపాడు, కర్నూలు జిల్లా చాగలమర్రిలో కూడా సాగు చేస్తారు. జనవరిలో తక్కువ దిగుబడి వచ్చినా ధర ఉండడంతోఅంతో ఇంతో నష్టాలు రాలేదు. ప్రస్తుతం సుమారు 300 ఎకరాల్లో కేపీ ఉల్లి పంట నీలాపురం, మదిరేపల్లె చిన్నసింగనపల్లెలో ఉంది. రైతులు ఈ పంటను 2, 3 రోజుల్లో తీసేందుకు సిద్ధమవుతుండగానే కేపీ ఉల్లి వ్యాపారస్థులు సిండికేట్ అయ్యి ధర తగ్గించారని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రతి ఏడాది కేపీ ఉల్లి రైతులు వ్యాపారుల చేతుల్లో నష్టపోతూనే ఉన్నారు. గతేడాది కూడా రైతులకు పలు వ్యాపారులు మోసం చేశారు. రూ.10వేలు, రూ.8వేలకు కొనుగోలు చేసిన ఉల్లిని చెన్నై నౌకాశ్రయంలో ఉన్నాయని అప్పుడే ఇక్కడ ధర తగ్గించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇదే రకం ఉల్లిని కర్నాటకలోని పలు ప్రాంతాల్లో పండిస్తారు. అక్కడ కూడా దిగుబడులు సక్రమంగా రావడం లేదని రైతులు తెలిపారు. ఈ ప్రాంతంలో కేవలం నలుగురు వ్యాపారులు మాత్రమే కొనుగోలు చేస్తారు. వారు సిండికేట్ అయ్యి ధర తగ్గించారని అందువల్ల తాము నష్టపోతున్నామని రైతులు వాపోయారు. విదేశాల్లో మంచి డిమాండ్ ఉన్న కేపీ ఉల్లికి ప్రభుత్వం సరైన మార్కెట్ సౌకర్యం కల్పిస్తే ఉల్లి రైతులు ఆర్థికంగా నిలదొక్కుకుంటారు. ఆ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కేపీ ఉల్లి రైతులు కోరుతున్నారు. చివరి దశలో ఉన్నందున మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినా ఫలితం ఉండదని వ్యాపారులపై ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి గతంలో ఉన్న ధరలకే కొనుగోలు చేసే విధంగా చూడాలని రైతులు కోరుతున్నారు.

# రాత్రి తరలింపు పగలు పవళింపు





**ఖాజీపేట,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

ఖాజీపేట మండలంలోని పలు పంచాయతీ లలో రోజురోజుకు అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని పలు పంచాయతీలో వ్యవసాయ భూములను లేఅవుట్‌గా మార్చడంతో పాటు ఎటువంటి అనుమతులు తీసుకోకుండా వ్యవసాయ భూములలోనే ప్లాట్లు వేసి అమ్ముకుంటున్న పరిస్థితి. అయితే ఈ ప్లాట్ల నిర్మాణం కోసం రోడ్లు నిర్మించాలి ఆ రోడ్ల నిర్మాణం కోసం రాత్రి సమయాలలో ఇష్టానుసారంగా అటు పుష్పగిరి ఇటు షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో నుంచి రాత్రి 08:00 నుంచి ఉదయం 5 గంటల వరకు ఈ వ్యవహారం నడిపిస్తున్నారు పుష్పగిరి సమీపం నుంచి తరలిస్తున్న గ్రావెల్ మునిపాక గ్రామస్తులు అడ్డుకోవడంతో దానిని రూట్ మార్చి షుగర్ ఫ్యాక్టరీ సమీపంలోని కొండ నుండి గ్రావెల్ తరలిస్తున్నారు. ఆ మార్గంలో ఎవరు అడ్డ చెప్పకపోవడంతో యదేచ్ఛగా గ్రావెల్ తరలిస్తూ పెట్రేగి పోతున్న అక్రమార్కులు అయితే ఇప్పుడు తరలిస్తున్న మార్గంలో గ్రావెల్ సరిగా లేకపోవడంతో మరో మార్గం ఎంచుకొని ఆ దారి ద్వారా రోడ్డును నిర్మించుకొని గ్రావెల్ తరలిస్తున్నారు. సమీపంలోని రైతు వార్త విలేకరికి ఫోన్ చేసి తెలియజేసారు. ఈ మార్గంలో ట్రాక్టర్లు వేగంగా వెళ్లడం వల్ల వారు సాగుచేస్తున్న మలబరి తోటల ఆకుల పైన ఎక్కువగా దుమ్ము నిలిచి ఉండడంతో అవి పట్టుపురుగులు తినడానికి సరిగ్గా పనికిరావని ఆందోళన చెందుతున్నారు. అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్నా ఎటువంటి స్పందన లేకపోవడంతో వారు మీడియాను (వార్త) ఆశ్రయించారు అక్రమ తరలింపును అడ్డుకుని మాకు న్యాయం చేయవలసిందిగా చెన్నముక్కపల్లెకు చెందిన రైతు దేవదాసు, రైతులు కోరుచున్నారు.

# విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలి

## - జిల్లా కలెక్టర్ విజయరామరాజు





**కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలను కూడా నేర్పించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలకు బాధ్యతగా మంచి చెడులు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ లో విద్యాశాఖాధికారులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు, పాఠశాలలోని విద్యార్థుల సమస్యలను గుర్తించాలని పరిష్కరించాల్సిన బాధ్యత ఉందన్నారు. అలాగే చైల్డ్ లేబర్ ఏవైనా సమస్యలు ఉన్నాయో పరిశీలించాలని తెలిపారు. బడిఈడు పిల్లలను బడిలో చేర్పించే చర్యలు తీసుకోవాలన్నారు. డ్రాపౌట్స్ అయిన పిల్లలను వెంటనే గుర్తించి బడిలో చేర్పించాలన్నారు. 18 సంవత్సరాల లోపు ఉన్న విద్యార్థినిలు తల్లిదండ్రుల నుంచి తమ పిల్లలకు ప్రభుత్వ ఎనియమ నిబంధనల మేరకు 18 సంవత్సరాలు దాటిన తరువాతనే వివాహం చేయగలమని లేఖను రాయించుకోవాలని చెప్పారు. ఈ విషయంపై ప్రతి ఒక్కరూ బాధ్యత, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న పిల్లలకు అదనపు తరగతి క్లాసులను ఏర్పాటు చేసి సిలబస్ పూర్తి చేసి 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ఎక్కడ కూడా పదో తరగతిలో తప్పిన విద్యార్థి ఉండకూడదన్నారు. కళ్లు లేని పిల్లలు ఉంటే వారిని జిల్లా విద్యాశాఖాధికారి దృష్టికి తీసుకురావాలని వారికి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి దేవరాజు, మండల విద్యాశాఖాధికారులు, సర్వశిక్ష సెక్టరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలకు బుద్ధి వచ్చేలా ప్రజలకు న్యాయం చేయాలి

ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి




వార్త IVవ పేజీలో

## పైప్‌లైన్‌కు మరమ్మతులు

పోరుమామిళ్ల రూరల్ ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ పరిధిలోని మెయిన్ రోడ్డు సాయిబాబా గుడి సమీపంలో రోడ్డు విస్తరణ మరమ్మత్తు పనుల నేపథ్యంలో మెయిన్ పైప్ంలైన్ పగిలిపోవడంతో ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు గురికాకూడదు అనే ఉద్దేశంతో పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ వెంటనే తన సొంత నిధులతో పైప్ లైన్ మరమ్మతులు చేపట్టారు.. జడ్పీహెచ్ఎస్ పాఠశాల పరిధిలో ఉన్నటువంటి మెయిన్ మోటర్ కాలిపోవడంతో ఐదువీదులలో నివసి స్తున్న ప్రజలకు నీటి సరఫరా నిలిచిపోయింది. వెంటనే మోటర్ మరమ్మ తులు చేపట్టి సమస్యలు పరిష్కరించారు. దీంతో ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంటిఎఫ్ క్యాంటీన్ వద్ద అన్నదానం

పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, యువ నాయ కులు గిరి ప్రణీత్ రెడ్డి ఆధ్వర్యం లో ప్రియతమ నాయకులు శాసనమండ లి సభ్యులు డిసి గోవిందరెడ్డి జన్మ దిన సందర్భంగా మంగళ వారం ఎంటిఎఫ్ క్యాంటీన్ వద్ద అన్నదాన కార్యక్రమం చేశారు. కార్యక్రమం ఉద్దేశించి నిగర్వి సౌమ్యులు విద్యావేత్త అయిన శాసన మండలి సభ్యులు డిసి గోవింద్ రెడ్డి 68వ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేస్తున్నామని వారికి ఆ దేవుడు ఆయురారో గ్యాలు ఎప్పుడు ఇవ్వవలసిందిగా ప్రతి ఒక్కరు ప్రార్థన చేయాలని ఇటువంటి పుట్టిన రోజులు మరిన్ని వారు జరుపు కోవాలని ప్రార్థించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు సి భాష, ఎంపిటిసి ఇసాక్ , భాష, రఫీ, రవి, జావిద్, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కురబలకోటకు రాయితీపై స్ప్రే డ్రోన్లు మంజూరు : ఏడీ

కురబలకోట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



ప్రభుత్వం వ్యవసాయ రంగానికి క్రిమిసంహారక మందులు స్ప్రే చేయడానికి సబ్సిడీపై డ్రోన్‌లు మంజూరు చేయిందని కురబలకోట వ్యవసాయ అధికారి ఎ.రాధా తెలిపారు. మండలానికి రెండు యూనిట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని అర్హత కలిగిన రైతుమిత్ర గ్రూపులకు వాటిని మంజూరు చేయడం జరుగుతోందని ఆమె తెలిపారు. ఒక్కో యూనిట్ ధర రూ.10లక్షలు కాగా ఇందులో 50శాతం ప్రభు త్వం సబ్సిడీ కల్పిస్తోందని తెలిపారు. రూ.లక్ష రైతుమిత్ర గ్రూపు వాటా కింది చెల్లించాల్సి ఉందని తెలిపారు. మిగుతాది బ్యాంకురుణం ద్వారా సమకూర్చుతుందని ఆమె తెలిపారు. అన్ని రకాల పంట లకు క్రిమిసంహా రక మందులను స్ప్రే చేయడానికి ఇది ఎంతో ఉపయోగపడు తుందని ఆమె తెలిపారు. ఆసక్తిగల రైతుమిత్ర గ్రూపులు ఏఓను సంప్రదించాలని ఆమె కోరారు. మండలానికి 5 యూనిట్లు సబ్సిడీపై ట్రాక్టర్లు మంజూరు అయ్యాయని ఆమె తెలిపారు. ఇందులో 40శాతం సబ్సిడీ ఉంటుందని తెలి పారు. ప్రధాన మంత్రి కిసాన్‌యోజనా పథకం కోసం ఈకేవైసి మార్చి 30లోపు రైతులు ఆర్బీకేల్లో చేయించుకోవాలన్నారు. 90శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ కొరకు రైతులు ఆర్బీకేల్లో పేర్లు నమోదు చేసుకోవచ్చునని ఆమె తెలిపారు. పంటలు వేసిన రైతులు ఈక్రాప్ బుక్కింగ్ చేసుకోవాలని ఆమె కోరారు.

## అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్

కురబలకోట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



మిట్స్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజ నీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొపెసర్‌గా పనిచేస్తున్న ఎస్.కుసుమకు డాక్టరేట్ ప్రధానం చేసి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. తమిళ నాడులోని వేలూరులో విట్ యూనివర్శిటి ఈ డాక్టరేట్‌ను ఆమెకు ప్రధానం చేసినట్లు ఆయన తెలి పారు. సటైన్ ఇన్విస్టిగేషన్ ఆన్ ఈసిజి బేస్ట్ కార్డియోలాకులన్ డిసీజ్ క్లాసి ఫికేషన్ యూజింగ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్ అనే అంశంపై పరిశోధనలు చేసి నందు కు డాక్టరేట్‌ను ఆమెకు ప్రధానం చేసినట్లు ఆయన తెలిపారు. ప్రొపెసర్ కుసుమ ను కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తి నాదేళ్ళ, కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాదిపతి కల్పన, అధ్యాపకులు అభినందించారు.

## టిడిపిలో క్రమశిక్షణ కలిగిన సైనికున్ని కోల్పాయం

### మాజీ సర్పంచ్‌కు నివాళులు : ఆర్‌జె.వెంకటేష్

రామసముద్రం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



మండలంలోని పెద్ద కురపల్లె పంచా యితీ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు మృతి చెందిన విషయం తెలిసిందే. అతని పార్థీవదేహాన్ని తెలుగుదేశం పార్టీ రాజం పేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్ జె. వెంకటేష్, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధు బాబు, రైతు నాయకులు మట్టికొండ వెంకటేష్, మహిళాప్రధాన కార్యదర్శి విజ యమ్మ సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. టిడిపిలో క్రమశిక్షణ కలిగిన సైనికున్ని కోల్పోయామని ఆవేదన చెందారు. కార్యక్రమంలో మండలంలోని కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రిప్ ఇరిగేషన్ యూనిట్లు పరిశీలన


రామసముద్రం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



ఏపి సూక్ష్మ నీటి సాగు పథకం యూనిట్లను రాష్ట్రస్థాయి అధికారి ఓఎస్‌టి వెంకటేశ్వర్లు, జిల్లా సూక్ష్మ సేద్య అధికారి వేంకటేశ్వరరెడ్డిలు మండలంలోని కన సాని కేసిపల్లె అరికెల గ్రామాల్లో పర్యటిం చారు. ప్రభుత్వ రాయితీ ద్వారా మంజూరు చేసి రైతుల పొలాలలో అమర్చిన డ్రిప్ ఇరిగేషన్ పరకరాలను తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డ్రిప్ ఇరిగేషన్ ద్వారా కలిగే ఉపయోగాలను, ఎరువుల యజమాన్యం చేసే విధానంపై రైతులకు తెలియ జేశారు. ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు 90శాతం రాయితీలో, 5 నుంచి 10ఎకరాల మధ్య ఉన్న రైతులకు 70శాతం రాయితీతో డ్రిప్పు పరికరాలు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మదనపల్లె ఉద్యాన వన అధికారి ఈశ్వర్‌ప్రసాద్‌రెడ్డి, ఎంఐడిసి హరినారాయణ, ఎంఐఈ క్రిష్ణనాయక్, ఎంఐఏట ఉమాదేవి హాజరయ్యారు.

## శ్రీ మల్లెం కొండేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ. 11,04,390

గోపవరం,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త;



మండలంలోని శ్రీ మల్లెం కొండేశ్వర స్వామి హుండీ ఆదాయాన్ని మంగ్లవారం లెక్కించారు. స్దానిక దేవా దాయ శాఖా కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.ఇందులో భక్తులు హుండీలో మొక్కుల ద్వారా సమర్పించిన సొమ్ము రూ,872708 అదే విదంగా స్వామి వారి కళ్యాణ సమయంలో భక్తులు రూ,231682 చదివింపుల ద్వారా మొక్కులు సమర్పించారు,ఈ ఓ శివయ్య, ఆలయ ఛైర్మెన్ గోవిందరెడ్డిల ఆద్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.అదే విదంగా 2,930 మిల్లీ గ్రా బంగారు.85 గ్రాముల వెండి భక్తులు స్వామి వారికి సమర్పించినట్లు వారు తెలిపారు.

## పరభాషలెన్నినేర్చినా మాతృభాషను మరువ వద్దు

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవ సందర్భంగా మంగళ వారం మునిసిపల్ పార్కులోని తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేసి ఆయన ప్రసంగించారు. తెలుగు పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మున్సి పల్ అసిస్టెంట్ కమిషనర్ రంగస్వామి మాట్లాడుతూ మన తెలుగు భాష లో ఉన్నన్నిప్రక్రియలు ఇతర భాషలలో లేవని అవధానము పద్య ము మన భాష సొంతమని వాటినిభావితరాలకు అందించాలని కోరారు తెలుగు పరిరక్షణ సంఘం కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం సమన్వయ కర్తగా వ్యవహరించి మాట్లా డుతూ పార్కులో గల విగ్రహాన్ని నూతన ప్రారంభం నాటికి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలనికోరారు. తెలుగు అధికార భాష సంఘం రాష్ట్ర సభ్యుడిగా ఎన్నికైన తవ్వా వెంకటయ్య మాట్లాడుతూ మన రాష్ట్రం కంటే విదేశాలకు వెళ్లిన వారు చక్కగా తెలుగు మాట్లాడుతున్నారని తెలుగును భావితరాలకు అందించాలని కోరారు కార్యక్రమం లో భాషా ప్రియులు గోపాలకృష్ణ ,ప్రభు కుమార్, బాలగంగాధర్ తిలక్, పాములేటి, ఆరవేటి నాగరాజు, చంద్రశేఖర్, పుత్తూరు సుబ్రహ్మణ్యం, కొత్తపల్లి శీను నావలిస్టు గంగాధర్ పాల్గొని తెలుగు తల్లి పాటలతో పద్యాలతో అంజలి ఘటించారు.

## కానపల్లెలో గడపగడపకు మన ప్రభుత్వం

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని కానపల్లె గ్రామంలో సర్పంచ్ కొని రెడ్డి శివ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొ న్నారు ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల లబ్ది తీరు పై ఆరా తీశారు సాంకేతిక కారణాలవల్ల అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని ప్రజలు తిరిగి దరఖాస్తు చేసు కోవాలని విజ్ఞప్తి చేశారు గ్రామంలోని మౌలిక వసతుల కల్పన రోడ్లు కాలువలు తాగునీరు లాంటి సమస్యలు ఏమున్నా త్వరగా వచ్చిన పరిష్కరిస్తామని పేర్కొ న్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు సాన బోయిన శేఖర్ యాదవ్ వైసీపీ మండల కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి పంచాయతీ వార్డు మెంబర్లు లక్ష్మీనారాయణ రెడ్డి తిరుపాల్రెడ్డి రమణారెడ్డి ప్రొద్దుటూరు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కొండ ధనలక్ష్మి వైసీపీ మహిళా నేతలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంపైనా, కార్యకర్తలపైనా దాడి అమానుషం

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై కార్యకర్తల పై దాడి అమానుష మని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్ల బోతుల నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం తన స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గన్నవరంలో వై.సి.పీ కార్యకర్తలు రెచ్చిపోయి రాడ్లు, కర్రలతో టి.డి.పీ కార్యకర్తలపై దాడి చేసి కార్యాలయ ఫర్నిచర్ ధ్వంసం చేసి, కార్లు పై పెట్రోల్ పోసి దహనం చేసి, టిడిపి కార్యకర్తలపై రాళ్ల వర్షం కురిపించి అంతటితో ఆగకుండా టి.డి.పి నేత పట్టాభి పైన, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బీసీ నేత దొంతు చిన్న పైన దాడిని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో పోలీసు శాఖ తీరు చూస్తుంటే వై.సి.పీ. లో విలీనం చేసినట్లుందన్నారు. వల్లభనేని వంశీ టి.డి.పి పార్టీ నుండి గెలిచి ఎమ్మెల్యే అయ్యి ఇప్పుడు వై.సి.పీలో చేరి అరాచకాలు సృష్టించ డానికి సిగ్గుండాలని, రాష్ట్రంలో టి.డి.పి.కి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అనగ తొక్కలని చూస్తు న్నారనీ అది వై.సి.పి వల్ల జరిగే పని కాదని తెలిపారు. నిన్న దాడి చేసిన వారిపై నాన్ బెయిల్బుల్ కేసులు పెట్టి అరెస్టు చేయాలని, లేకపోతే తెలుగు యువత ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నిరసనలు చేపడ తామని నల్లబోతుల నాగరాజు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## విలీన ప్రతిపాదనను విరమించుకోవాలి

బద్వేలు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల సం ఖ్య 10 లోపు ఉన్న పాఠశాలలను సమీ ప పాఠశాలల్లో విలీనం చేసే ప్రతిపా దనను విరమించుకోవాలని పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మానుగుంట రవిశంకర్ ప్రభుత్వానికి ఒక ప్రకటన లో విన్నవించారు. ఇలాంటి ప్రతిపాదనలు ప్రాథమిక విద్యా వ్యవస్థకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని, రాబోయే రోజులలో ప్రభుత్వం అనుసరిస్తున్న ఇలాంటి అసంబద్ధ విధానాల వలన గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక పాఠశాలలు కనుమరుగై పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితులు నెలకొంటాయని తెలిపారు. ప్రస్తుతం విద్యా వ్యవస్థపై ప్రభుత్వం అనుసరిస్తున్న అసంబద్ధ నిర్ణయాల వలన ప్రైవేట్ విద్యా వ్యవస్థను బలోపేతం చేసే విధంగా ఉందన్నారు. కావున ఇప్పటికైనా బడులను విలీనం చేసే ప్రతిపాదనను ప్రభుత్వం విరమించు కొని ప్రాథమిక విద్యా వ్యవస్థను పటిష్టం చేసే విద్యా ప్రణాళికలను రూపొం దించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు కోరారు.


## లోకేష్ పాదయాత్రను జయప్రదం చేద్దాం

పీలేరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్తః

పీలేరు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాలు మేరకు మార్చి మొదటివారంలో జరగనున్న లోకేష్ యువగళం పాద యాత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పీలేరు మండల తెలుగుయువత అధ్యక్షులు నల్లారి రియాజ్ ఓ ప్రకటనలో తెలిపారు. లోకేష్ పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైకాపా నాయకులు అడుగడుగునా ఆటంకాలు సష్టిస్తూ రాక్షసానందం పొందుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో తెదేపా గెలవడం చంద్రబాబునాయుడు సీఎం కవడం తథ్యమన్నారు. మండలంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు యువత, అనుబంధ సంఘాల అందరూ కలిసి పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.


## క్రికెట్ జట్టుకు వాల్మీకిపురం విద్యార్థులు ఎంపిక

వాల్మీకిపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్తః



ఏసీఏ జిల్లా అసోసియేషన ఆద్వర్యంలోని వాల్మీకిపురం క్రికెట్ సబ్ సెంటర్‌లో జరుగుతున్న క్రికెట్ క్యాంపు నుంచి ఇద్దరు క్రీడాకారులు దినేష్ (ఆఫ్‌స్పిన్) పి.ధనుష్ (ఓపెనింగ్ బ్యాడ్మెంటన్‌లు స్కూల్ గేమ్స్ ఆఫ్ చిత్తూరు ఎస్‌జీఎఫ్ అండర్-14 క్రికెట్ జట్టుకు ఎంపికైనట్లు కోచ్ సునీల్ కుమార్ మంగళవారం తెలిపారు. వీరు కష్ణా జిల్లా మచిలీపట్నంలో ఈనెల 23 నుంచి 25 వరకు జరిగే ఎస్‌జీఎఫ్ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల క్రికెట్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. వీరి ఎంపికపట్ల వీసీసీ అధ్యక్షులు శ్రీధర్, సీనియర్ క్రికెట్ క్రీడా కారులు షాహిద్, భరత్ అభినందనలు వ్యక్తం చేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## 108లో సురక్షిత ప్రసవం



వాల్మీకిపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్తః

గుర్రంకొండ మండలం పాయలవారిపల్లెకు చెందిన బాలాజీ భార్య రేణుక రెండో ప్రసవం కోసం వాల్మీకిపురం ప్రభుత్వాసుపత్రికి 108లో వస్తుండగా మార్గమద్యంలో సురక్షితంగా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డకు స్థానిక వైద్యులు ప్రత్యేకంగా వైద్యసేవలు అందించారు. మెరుగైన వైద్యం కోసం మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈకార్యక్రమంలో 108 సిబ్బంది వాణి, వెంకటస్వామిలు పాల్గొన్నారు.

## వైసీపీ రౌడీ మూకల దాడిని ఖండించిన నల్లారి..!


పీలేరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్తః



కష్ణా జిల్లా గన్నవరంలో వల్లభనేని వంశీ వైసీపీ వర్గీయులు టీడీపీ కార్యాలయంలో జొరబడి ఫర్నీ చర్, కంప్యూటర్‌లు ధ్వంసం చేసి బ్యానర్లు చింపి పెట్రోలు పోసి కార్లకు నిప్పంటించి కత్తులతో వీరంగం సష్టించిన వైకాపా గుండాలు తగిన మూ ల్యం చెల్లించుకోక తప్పదని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. జగన్‌మోహన్‌రెడ్డి పైశాచిక ఆనందం కోసమే రౌడీ మూకలు రెచ్చిపోతూ మహిళలు అని చూడకుండా కొట్టి గాయపరిచారన్నారు. అంత విధ్వంసం చేస్తున్న అక్కడున్న పోలీసులు రౌడీ మూకల్ని నియంత్రించ కుండా ప్రేక్షకపాత్ర పోషించడం బాదాకరమన్నారు. వైసీపీలు రౌడీలు దాడులు చేస్తుంటే పోలీసులు మౌనంగా ఉండటం వెనుక ఏముందో చెప్పాలని వైసీపీ రౌడీ రాజ్యంలో రాష్ట్రంలో ఖాకీ దుస్తుల విలువలు దిగజారుతున్నాయన్నారు. టీడీపీ కార్యాలయం ధ్వంసం చేసి పలుకార్లకు నిప్పు పెట్టడంపై అక్కడికి వెల్లిన టీడీపీ నాయకుల్ని పోలీసులు అరెస్టు చేయడం సిగ్గుచేటని అన్నారు. రాజకీయాన్ని రాజకీయంగానే ఎదుర్కోవాలి గాని దాడులకు దిగడం సిగ్గు మాలిన చర్య అన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని త్వరలోనే ప్రజలు మిమ్మల్ని మీపార్టీని బంగాళాఖాతంలో కలపడానికి సిద్దంగా ఉన్నారని విమర్శించారు.

## ఎపి కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కోఆప్షన్ మెంబరుగా అమతతేజ

పీలేరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్తః



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కోఆప్షన్ మెంబరుగా ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమత తేజ నియమితులైనట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నుంచి ఆదేశాలు వెలువడ్డాయి. ఈసందర్భంగా నూత నంగా నియమితులైన పీసీసీ కోఆప్షన్ మెంబరు అమతతేజ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవుల్లో నియమించిన మల్లి కార్జున కార్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, గిడుగు రుద్రరాజు, రాకేష్‌రెడ్డి, జంగా గౌతంలకు కతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు కట్టుబడి పార్టీ అభివద్ధికి కషిచేస్తామన్నారు. కేం ద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం రావడానికి కషి చేస్తామన్నారు.

## నితిన్ మృతికి నివాళులు

పీలేరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్తః



స్థానిక ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి మండలంలోని రెడ్డివారిపల్లె గ్రామం కొత్తపల్లె నందు వైకాపా నాయ కులు మోహన్ కుమారుడు నితిన్ మర ణించిన విషయం తెలుసుకొని అతని స్వగహానికి వెళ్లి మతదేహానికి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యేతో పాటు ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, మైనారిటీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఉన్నారు.

## మనిషి మనుగడకు మాతృబాష కీలకం

వాల్మీకిపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్తః



మనిషి మనుగడ సాధించాలంటే మాతబాష కీలకమని విశ్రాంతి హెచ్ఎం జావిద్ హుస్సేన్ అన్నారు. మంగళవారం స్థానిక ఉర్దూ అకాడమి గ్రంథాలయం లో అంతర్జాతీయ మాతబాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి జావిద్‌హుస్సేన్ మాట్లా డుతూ దేశంలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అనేక రాష్ట్రాలు, అనేక ప్రాంతీ య బాషలు ఉన్నప్పటికి ఉర్దూ కూడా ఒక గొప్ప బాషా అని అన్నారు. సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్, డాక్టర్ అల్మాఇక్బాల్, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఉర్దూ బాష కోసం చేసిన సేవలను ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది జాహిద్, మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్‌బాషా, విశ్రాంత ఉద్యోగులు అమీర్‌హుస్సేన్, మౌలానా అబ్దుల్ వలీ, అబ్దుల్‌గఫూర్, సాదిక్, సాహిద్, సుఫియాన్, ఇమ్రాన్, నిజాముద్దీన్, మతపెద్దలు యువకులు గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు

కలకడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్తః

మండల కేంద్రంలో కలకడ పోలసుస్టేషన్ నందు హెడ్‌కానిస్టేబుల్ రమేష్ మాట్లాడుతూ 19వ తేదీ రాత్రి కె.బాటవారిపల్లె లో నివాసం ఉంటున్న నాగా ర్జున, నాగరత్నమ్మ దంపతులు కలకడలోని శ్రీసిద్దేశ్వరస్వామి దేవాలయానికి ద్విచక్రవాహనంలో వెలుతుంగా పీలేరు నుంచి రాయచోటికి వెళుతున్న ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి ఢీకొనడంతో నాగరత్నమ్మకు తీవ్రగాయాలైయ్యాయి. ఈవిషయమై నాగరత్నమ్మ భర్త నాగార్జున పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా అతని ఫిర్యాదు మేరకు ఈప్రమాదానికి కారణమైన కేవి.పల్లె మండలం మహల్‌రాజుపల్లె నివాసి జె.చంద్ర డ్రైవరుపై కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

## అంతర్జాతీయ మాతభాషా దినోత్సవం

పీలేరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్తః



అంతర్జాతీయ మాతబాషా దినోత్స వం సందర్భంగా స్తానిక వీఎస్ఎన్ సిద్దార్థ పాఠశాల వ్యవస్థాపకులు తెలుగు బాషాభి మాని స్వర్గీయ వడ్లమూడి శ్రీని వాసు లు నాయుడు స్మత్యర్థంతో " తెలుగుబాషా సమితి" ఆధ్వర్యంలో మంగళ వారం మాతబాషా దినోత్సవం జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ మాతబాషకు వందనం, మాతబాష సుందరం, మాతబాష మధురం, మధుర సుధల మకరంధం జలకనూరి మురళీధర్‌రాజు అని అన్నారు. ఉదయం తెలుగుబాషా సమితి అధ్యక్షతన విద్యార్థులచేత పట్టణంలో మాతబాష నినాదా లతో ఊరేగింపు నిర్వహించారు. మద్యాహ్నం రెండు గంటలకు వీఎస్ఎన్ సిద్దార్థ యాజమాన్యులు మాధవి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి విచ్చేసిన తెలుగుబాషా సమితి అధ్యక్షులు జనకనూరి మురళీధర్ రాజు మాట్లాడుతూ మాతబాష మధురమైనది, మాధుర్యం మరువలేనిదని వివిధ తెలుగు పద్య పోటీలు, వ్యాసరచనలు, వకత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్తులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వీఎస్ఎన్ సిద్దార్థ పాఠశాల యమాన్యులు మాధవి, ప్రిన్సిపాల్ సురేష్, తెలుగు ఉపాధ్యాయులు చలపతినాయుడు, బాబు, సురేంద్ర, శైలజ, మురళి, ప్రేమ, సుమతి, ఇతర ఉపాధ్యాయులు తెలుగుబాషాభిమానులు విద్యార్తులు పాల్గొన్నారు.

## సైనిక్ నగర్‌లో పారిశుద్ధ్యం పర్యవేక్షణ

పీలేరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్తః



స్థానిక సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా మంగళవారం పట్టణంలోని రెండవ వార్డులోని సైనిక్ నగర్‌లో కాలువ పరిశుభ్రం చేయంచుటను సర్పంచి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ సిబ్బంది పరిశీలించారు. అనంతరం వీధిలో ఉన్న ఫోల్స్‌లకు వీధి దీపాలను ఏర్పాటు చేయిం చారు.

## టార్గెట్లు విధించి ఒత్తిడికి గురి చేయడం సరికాదు

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



ఆచరణ సాధ్యం కాని టార్గెట్లను విధిస్తూ ఉద్యోగులను మానసిక ఒత్తిడికి గురి చేయడంతో పాటు ఆర్థికంగా చితికి పోయేలా చేయడం అధికారులు మాను కోవాలని అఖిలభారత తపాలా ఉద్యో గు ల సంఘం ఆధ్వర్యంలో సభ్యులు కడప తపాలా సూపరింటెండెంట్ కార్యాల యం ఎదురుగా మంగళవారం ధర్నా చేశారు. డివిజనల్ సెక్రటరీ జీవీ సుబ్బా రెడ్డి, పీఏ సలాం తక్షణమే టార్గెట్ల విషయంలో ఉద్యోగులపై వేధింపులు మాను కోవాలన్నారు. కార్యక్రమంలో రమణయ్య, పాలకొండ్రాయుడు, మునాఫ్, వెంక టేష్, గోవింద్, మహబూబ్‌బాషా, ప్రభాకర్, పెన్సనర్ అసోసియేషన్ సెక్రటరీ జయరాములు, ట్రెజరర్ సుబ్బరాయుడు, హాజరయ్య మద్దతు తెలిపారు.

## దొంగతనం కేసులో బాలున్ని అబ్జర్వేషన్ హోంకు తరలింపు

ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

దొంగతనం కేసులో చట్టంతో సంఘర్షణ పడిన బాలునిపై నేరం నిరూపణ కావడంతో మంగళవారం జేజేబీ కడప మెజిస్ట్రేట్ షేక్ రియాజ్ ఒక సంవత్సరం పాటు బాలల అబ్జర్వేషన్ హోంకు తరలించాలని ఆదేశించారు. వివరాల్లోకి వెళ్తే.. ప్రొద్దుటూరు టౌన్, పాండురంగస్వామి గుడి, ఇంటి నెంబరు 15/42-2-1లో నివాసం ఉన్న దూదేకుల మౌలాలి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు మేనేజరుగా పని చేస్తూ ఉండగా ఆయన భార్య స్టేట్ బ్యాంక్‌లో క్యాషియర్‌గా పని చేస్తున్నారు. ఇరువురు డ్యూటీకి వెళ్లగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో వారి ఇంటి తాళం పగలగొట్టి పడ గదిలోని బీరువాలో ఉన్న సుమారు 40 గ్రాములు బంగారు వస్తువులు దొంగలించగా కేసు నమోదు చేసిన అప్పటి ఎస్సై నరసయ్య విచారణ చేసి దొంగిలించిన బాలుడిని, వస్తువులను స్వాధీనం చేసుకొని బాలుడిని కడప జువైనల్ హోంకు తరలించారు. ప్రొద్దుటూరు 2వ పట్టణ ఇన్‌స్పెక్టర్ ఇబ్రహీం ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ రామాంజనేయులు సకాలంలో సాక్షులను హాజరు పరిచి ట్రైల్ జరిగిన తరువాత పై కేసులో చట్టంతో సంఘర్షణ పడిన బాలుడిపై నేరం రుజువు కావడంతో కోర్టు ఒక సంవత్సరం పాటు అబ్జర్వేషన్ హోంకు తరలించాలని ఆదేశించారు. ఈ కేసులో ఫిర్యాది తరుపు గవర్నమెంట్ పీపీ ఖాదర్ బాషా వాదించారు.

## యూరియాను సరఫరా చేయాలి

దువ్వూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వివిధ పంటలు సాగు చేసిన రైతులకు యూరియా కొరత వేధిస్తోంది. మూడు రోజులుగా దుకాణాల్లో, రైతు భరోసా కేంద్రాల్లో యూరియా లేకపోవడంతో ఇతర మండలాలకు వెళ్లి తెచ్చుకుంటున్నారు. ఖరీఫ్ సీజన్‌లో ఆర్‌బీకేలో ఎక్కువ రసాయనిక యూరియా విక్రయించారు. రబీలో ఎందుకో కానీ ఆర్‌బీకేల ద్వారా రసాయనిక ఎరువులు సరఫరా కాలేదు. జిల్లా వ్యవసాయ శాఖ కేవలం ప్రైవేటు దుకాణాల్లో యూరియా కేటాయించింది. ప్రస్తుతం రబీ సీజన్‌లో సాగు చేసిన కొర్ర, నూగు, వేరుశనగ, మినుము తదితర పంటలకు యూరియా అవసరం ఎక్కువగా ఉన్నందున జిల్లా వ్యవ సాయాధి కారులు స్పందించి ఆర్‌బీకేలకు, ఎరువుల దుకాణాలకు యూరియా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

## పంటపొలాలలో వ్యక్తి అనుమానాస్పద మృతి

రాజుపాళెం,ఫిబ్రవరి21,ప్రభాతవార్త.



మండల పరిధిలోని కూలూరు గ్రామ పంట పొలాలలో అదేగ్రామానికి చెందిన చిలంకూరు భూ పాల్ (52) అనే వ్యక్తి అను మాస్పాదంగా మృతిచెం దాడు. ఈ విషయం పైన మృతుడి భార్య పిర్యాదు మేరకు యస్.ఐ రాజ గోపాల్ కేసునమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మృతుడి భార్య లక్ష్మీదేవి తెలిపిన వివరాల ప్రకారం తన భర్తకు అనారోగ్య సమస్యలు ఉన్నాయని,ఇటీవల చాగలమర్రి దగ్గర ఆక్సిడెంట్ చేసి తప్పించుకు తిరుగతూ పంటపొలాలలో మృతిచెంది శవంగా మంగళవారం కనిపించాడని తెలిపినట్లు పోలీసులు తెలిపారు. అనుమా నాస్పదంగా మృతచెందిన భూపాల శవను పోస్టుమార్టనకు ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు తెలిపారు.

## ఎమ్మెల్సీ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



అనాథ వృద్ధులకు పండ్లు, భోజనం అందజేస్తున్న వైసీపీ నాయకులు.

ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి జన్మదిన సందర్భంగా మంగళవారం మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజ గోపాల్ రెడ్డి, కన్వీనర్ ఈగ యద్దా రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డి స్వగృహం వద్ద పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. అనంతరం ఆనంద నిలయం నిరాశ్రయుల వసతిగృహంలో ఉండే వృద్ధులకు పండ్లు, తినుబండారాలతో పాటు వారికి భోజన వసతిని వారి చేతుల మీదుగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, కన్వీనర్ ఈగ యద్దారెడ్డి, స్టేట్ డైరెక్టర్ గుర్రంపాటి సుందర రామిరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు గోపాలస్వామి, సాయికృష్ణ, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి, బంగారు శీనయ్యతో పాటు పలువురు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఓటమి ఎరుగని నేతగా నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాడుతున్నారని కొనియాడు. ఈ కార్య క్రమంలో పంగా చెన్నకృష్ణా రెడ్డి, సింగసాని శివయ్య, మౌలాలి, గొడుగునూరు ప్రతాప్, జిఎన్ గోల్డ్ ప్యాలెస్ రమేష్ బాబు, పుత్తా శ్రీరాములు, చెవుల వెంకటేశ్వర్లు, బిజ్జం రమణ, అనిల్ కుమార్ రాజు, రామనబోయిన శ్రీనివాసులు యాదవ్, ఎస్.వి.సుబ్బారావు, కె.వి.సుబ్బారావుతో పాటు ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు మట్కా నిర్వాహకులు అరెస్ట్ - రూ.45వేలు స్వాధీనం



కడప క్రైం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

చిన్నచౌకు పోలీసు స్టేషన్ పరిధిలోని పాత బైపాస్ సమీపంలో మంగళవారం ముగ్గురు మట్కా నిర్వాహకులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.45వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు చిన్నచౌకు సీఐ శ్రీరామ్ శ్రీనివాస్ తెలిపారు. ఆయన వివరాల మేరకు చిన్నచౌకు బైపాస్ సమీపంలో మట్కా నిర్వహిస్తున్నట్లు తమ సిబ్బందికి సమాచారం రావడంతో దాడులు నిర్వహించి వారిని అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎస్.కె.రోషన్, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వైసీపీ ఉన్మాదులు పెట్రేగిపోతున్నారు

### టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

రాష్ట్రంలో వైసీపీ ఉన్మాదులు పెట్రేగిపోతున్నారని గన్నవరం టీడీపీ కార్యాలయంలో వారి మూక దాడి దుర్మార్గమని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో వైసీపీ ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు చీదరించుకుంటున్నారని టీడీపీకి వస్తున్న ఆధరణ చూసి వణుకు పుడుతోందని పేర్కొన్నారు. టీడీపీ కార్యాలయంపై దాడి చేసి, వాహనాలను దగ్ధం చేసి, టీడీపీ నాయకులపై వైసీపీ అరాచక శక్తులు చేసిన దాడి చూస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవనేది స్పష్టంగా కనిపిస్తోందన్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడిని ప్రజాస్వామిక వాదులు ఖండించాలని వెంటనే గవర్నర్ జోక్యం చేసుకొని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

## డిఎస్పి కేశప్ప



మదనపల్లె, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

విద్యార్థిని, విద్యార్థులు చిన్న నాటి నుంచి క్రమశిక్షణతో ఇష్టపడి కష్టపడి చదవడం వల్ల జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు నని డిఎస్పి కేశప్ప తెలిపారు. స్థానిక జిఆర్‌టి ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్‌లో జరిగిన ఓ కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పదవతరగతి విద్యార్థులకు, హైస్కూల్ విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టాన్ని గుర్తించుకొని ఉపాధ్యాయుల సూచనల మేరకు బాగా చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వన్‌టౌన్ ఎస్ఐ హరిహరప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రెండవ పట్టణ పోలీస్ హెడికానిస్టేబుల్ రామమూర్తి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మాతృభాషపై విద్యార్థులు మక్కువ పెంచుకోవాలి



మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

మాతృభాషలో విద్యార్థులకు ఆసక్తి పెంచడంలో తెలుగు ఉపాధ్యాయుల పాత్ర ఉందని హెచ్ఎం రెడ్డన్నశెట్టి తెలి పారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం అంత ర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ, అధ్యాపక బృందం సంయుక్తం గా నిర్వహించిన తెలుగు బాషోత్సవంలో ఎం.బాషా ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసం గించారు. వేమన శతకంలోని, భాస్కర్ శతకంలోని పద్యాలు పాడి విద్యార్థులకు తెలుగు బాషపై మక్కువను ఉత్తేజం, ఆసక్తిని కలిగించారు. తెలుగుబాషను అభ్య సించి విద్యార్థులకు నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. గాలి రవీంద్ర మాట్లాడుతూ తెలుగుబాష పరిరక్షణకు అందరూ అంకితభావంతో కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయు లు క్రిష్ణప్ప, రామమూర్తి, భారతమ్మ, సావిత్రి, సరళ, లక్ష్మిదేవి పాల్గొన్నారు.

## పొలంబడి శిక్షణా కార్యక్రమం




జమ్మలమడుగు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

ముద్దనూరు మండలం బడుగు వారిపల్లె గ్రామంలో ప్రకృతి వ్యవసాయం కింద వేరుశనగ పంటలో నిర్వహించే పొలం బడి శిక్షణ కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణా రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు వారిపల్లె గ్రామంలో ప్రకృతి వ్యవసాయం కింద కొంత మంది రైతులు పంటలను సాగు చేస్తున్నారని ఇందులో భాగంగానే రైతు ఓబులేసు వేరుశనగ పంటను సాగు చేస్తున్నారని మంచి దిగుబడులు సాధించారన్నారు. వేరుశనగ పంటలో రసీం పీల్చే పురుగుల నివారణకు పసుపు బ్లూ రంగు జిగురు అట్టలను రైతు పొలంలో అమర్చడం జరిగిందని తెలిపారు. ప్రకృతిలో లభించే ఆకులు, అలుములతో కషాయాలను తయారు చేసి వాటిపై పిచికారి చేసి వేరుశనగ పంటను సాగు చేస్తున్నారని అంతర పంటగా ముల్లంగి, గోరు చిక్కుడు, క్యాబేజీ, క్యాలీఫ్లవర్ పంటలను సాగు చేస్తూ వాటి ద్వారా వచ్చే ఆదాయం ప్రధాన పంట వేరుశనగ పంటకకు కావాల్సిన పెట్టుబడి కొరకు అంతర పంటల ద్వారా వచ్చిన ఆదాయంతో సాగు చేస్తున్నా రన్నారు. పొలంబడి కార్యక్రమంలో 14 వారాల పాటు ప్రతి వారం క్రమం తప్పకుండా క్షేత్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఉద్యాన సహాయకులు ప్రశాంత్‌కుమార్, సిబ్బంది విజయ్‌కుమార్‌రెడ్డి, రమణయ్య, భూపాలుడు, సుదీర్, ప్రవీణ్, రామసుధ, శ్రీదేవి, శైలజ, పావని, అంజనమ్మ, రాధిక, లక్ష్మీదేవి, పుష్పావతి, రైతులు నాగేశ్వర నాయుడు, రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

## 28న ఆప్‌కి ఆవాజ్ నగర మహాసభ

కడప ఏడురోడ్లు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



ఈనెల 28వ తేదీన ఆప్‌కి ఆవాజ్ నగర మహాసభను జయప్రదం చేయాలని ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆరిఫ్‌ఖాన్, మగ్బుల్ బాషా మంగళవారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర వ్యాప్తంగా 2016లో స్థాపించడం జరిగిందని నగరంలో కూడా 2016 నుంచి స్థానికంగా మైనార్టీల సమస్యలపైన మైనార్టీలకు రావాల్సిన హక్కులపై పోరాటాలు చేస్తూ ముందుకు పోతోందని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల పట్ల వారి వర్గాల పట్ల ఎన్నికల రూపంలో ఇచ్చిన హామీ కోసం పోరాటాలు చేస్తూ స్థానిక ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు పోతోందన్నారు. మైనార్టీల హక్కుల కోసం జరిగే పోరాటంలో భాగస్వాములు కావాలని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వీరపోగు రాజన్నకు విజయమ్మ నివాళి

పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



పోరుమామిళ్ళ మండ ల పరిధిలోని కవలకుంట్ల గ్రామ వాస్తవ్యులు వీరపోగు రాజన్న మరణ వార్తను తెలుసుకున్న బద్వేలు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ పూలమాలతో నివాళు లర్పించి వారి కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేసి ఆ కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

## జగన్ పాలనలో సామాజిక న్యాయం

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికల విషయంలో సామాజిక న్యాయం జరిగిందని మాజీ మంత్రి, వైఎస్ఆర్‌సీపీ నాయకుడు రామసుబ్బారెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు అన్నారు. 45 ఎమ్మెల్సీలలో 30 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారు. అందరూ హర్షించేలా రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం పాటించి అమలు చేస్తోందని కొనియాడారు. ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చినందుకు సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం కడప అపూర్వ సమావేశ మందిరంలో కడప మేయర్ సురేష్‌బాబు, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డితో కలిసి రామసుబ్బారెడ్డి పాత్రికేయులతో మాట్లాడారు. కౌన్సిల్ లో బీసీలకు 68శాతం భాగస్వామ్యం కల్పించిన ఘనత సీఎంకే దక్కిందన్నారు. టీడీపీలో వర్గ పోరు ఉన్నత వర్గాలకు, సామాన్యులకు మధ్య జరుగుతున్న పోరును తలపిస్తుందన్నారు. వైఎస్ఆర్ ప్రజా కర్షకంగా పాలించారు. అందువల్లే ప్రజలు సంతోషంగా ఉన్నారు. రాష్ట్రంలో నీటి ప్రాజెక్టులు వైఎస్ఆర్ వల్లే పూర్తయ్యాయని అభిప్రాయ పడ్డారు. నాడు-నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి జరిగిందన్నారు. సచివాలయ వ్యవస్థ వంటి పాలనతో ప్రజలకు మేలు జరుగుతోందని తెలిపారు. వైసీపీ పాలన చూసి టీడీపీ నేతలకు పాలు పోలేదన్నారు. జగన్ నాయకత్వం పట్ల పూర్తి విశ్వా సం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కడప మేయర్ సురేష్‌బాబు, డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, జమ్మలమడుగు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## నారాలోకేష్ పాదయాత్రపై షెడ్యూల్ విడుదల

### పార్లమెంటు టిడిపి ఇన్‌చార్జ్ గంటా నరహరి

మదనపల్లె, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



రాజంపేట పార్లమెంటు పరిధిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టే పాదయాత్ర వచ్చేనెల 3 నుంచి నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు పార్లమెంటు ఇన్‌చార్జ్ గంటా నరహరి తెలిపారు. ఈ మేరకు ఈ యువగళం పాదయాత్రపై టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి, చంద్ర మోహన్ రెడ్డి, బీద రవీంద్ర, ఆర్.శ్రీనివాసులురెడ్డిలు షెడ్యూల్‌ను విడుదల చేశారు. మార్చి 2న రాత్రి పుంగనూరు నియోజకవర్గంలోని పులిచెర్ల మండలం కొమ్మిరెడ్డిగారిపల్లె వద్ద రాత్రి బస చేస్తారని అక్కడ నుంచి మొదలై పుంగనూరు, పీలేరు, మదనపల్లె, తంబళ్ళపల్లె, నియోజకవర్గంలో మార్చి 17వరకు ఈపాద యాత్ర సాగనున్నట్లు తెలిపారు. మార్చి 12, 13న ఎమ్మెల్సీ ఎన్నికల ఉన్నందున పాదయాత్రకు విరామం ప్రకటిస్తారని, సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోకి మార్చి 18నుంచి నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున ఉమ్మడి చిత్తూరు జిల్లాలో లోకేష్ పాదయాత్రకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు రావాలని సూచించారు. ఇదివరకు జరిగిన యువగళం పాదయాత్రలో ప్రజలు బ్రహ్మరథం పట్టి ముందుకు సాగేందుకు సహకరించాలని తెలిపారు.

## శివరాత్రికి స్పెషల్ బస్సుల ఆదాయం రూ.16.27లక్షలు

### డిపో మేనేజర్ ఎం.వి.రమణారెడ్డి

మదనపల్లె, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

మదనపల్లె ఆర్టీసి వన్‌డిపో పరిధిలో శివరాత్రి పర్వదినాన వివిధ రూట్లలో శివాలయాలకు వేసిన ప్రత్యేక బస్సులతో రూ.16.27లక్షలు ఆదాయం వచ్చినట్లు డిపో మేనేజర్ ఎం.వి.రమణారెడ్డి తెలిపారు. ప్రతి ఒక్క డ్రైవర్, కండక్టర్, సిబ్బంది సహకారంతో డిపోకు ఈ ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. మల్లయ్య కొండ కిందికి, పైకి 20 బస్సులతో రూ.8.79లక్షలు, మదనపల్లె-తంబళ్ళపల్లె మల్లయ్యకొండ కిందకు 20బస్సులు వేయగా రూ.4.45లక్షలు, తంబళ్ళపల్లె బస్టాండు మల్లయ్యకొండ కిందకు 5బస్సులకు రూ.1.51లక్షలు ఆదాయం, అంగళ్ళు చిన్న మల్లయ్యకొండ 8బస్సులు వేయగా రూ.1.40లక్షలు వచ్చాయని తెలిపారు. బస్సులలో ప్రయాణించి మల్లయ్యకొండ భక్తులు మల్లికార్జునస్వామి ఆశీస్సులు పొందినందుకు ముఖ్యంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిరోడ్డు వేయించి ఆర్‌టిసి బస్సులు సునాయసంగా తిప్పడానికి సహకరించి ఆర్టీసి ఆదాయాన్ని పెంచేందుకు సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన సేవలందించండి

### ఏపి శ్యాప్స్ జేడి సుబ్రమణ్యంరెడ్డి


మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:



ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఏపి శ్యాప్స్ జాయింట్ డైరెక్టర్ జేడి సుబ్రమణ్యంరెడ్డి పేర్కొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం మదనపల్లె జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేశారు. ముఖ్యంగా ఏఆర్‌టి, ఐసీజిసి, క్షయ, రక్తనిధి కేంద్రాలను తనిఖీ చేసి మెడికల్ సూపరింటెండెంట్ చాంబర్‌లో వైద్యసిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా జేడి మాట్లాడుతూ ఏఆర్‌టి కేంద్రంలో సిబ్బంది కొరత ఉందన్నారు. దీంతో రోగులకు మెరుగైన సేవలు అందడం లేదన్నారు. పైగా ఉన్న సిబ్బందిపై అదనపు భారం పడుతోందన్నారు. హెచ్ఐవి చాపకింద నీరులా విస్తరిస్తుండడంతో రోగుల సంఖ్య పెరుగుతోందన్నారు. ఏఆర్‌టి కేంద్రంలో ఓపి టెస్టులు, మందుల కోసం వచ్చే వారి సంఖ్య భారీగా పెరిగిందన్నారు. కొద్దిరోజులుగా వైద్యాధికారులు అందుబాటులో లేకపోవడంతో సేవల్లో అంతరాయం ఏర్పడుతోందన్నారు. కేంద్రంలో సిబ్బంది కొరతపైఏపి శ్యాప్స్‌కుప్రతిపాదనలు పంపామని త్వరలో నియామకానికి చర్యలు తీసుకొంటామని స్పష్టం చేశారు. సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే రోగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా కేంద్రాల్లో మౌళిక వసతులు అందుబాటులో ఉండాలన్నారు. రోగుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. అనంతరం అయా కేంద్రాల రికార్డులను పరిశీ లించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ పద్మాంజలీదేవి, ఆర్ఎంఓ దివాకర్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## దిశాయాప్‌పై అవగాహన కల్పించాలి : డిఎస్‌పి


మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:



పట్టణంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ లో మహిళా సంరక్షణ పోలీసులతో డిఎస్‌పి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంగళవారం డిఎస్‌పి మాట్లాడుతూ దిశాయాప్, సైబర్ క్రైం, మాదకద్రవ్యాల వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించి వారిలో చెడుఅలవాట్లకు దూరంగా ఉండేలా చేయాలని సూచించారు. అన్నమయ్యజిల్లా ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేంకు ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. మహిళా పోలీసులు ప్రజల్లోకి వెళ్ళి విద్యార్థులనుచైతన్యపరచాలని తెలిపారు. సమావేశంలో వన్‌టౌన్ ఎస్ఐ శ్రీహరిహరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## 27 మంది అసిస్టెంట్ ఎలక్ట్రిషన్ల ఎంపిక

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె ప్రభుత్వ టీఎన్ వెంకట సుబ్బారెడ్డి ఐటీఐలో గత కొంత కాలంగా స్కిల్ హబ్ సెంటర్‌లో ప్రావీణ్యం పొందిన 27 మందికి ఉద్యోగావకాశాలు కల్పించినట్లు ఐటీఐ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్కిల్‌హబ్ సెంటర్ ద్వారా ఎంపికైన విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు తమకు నచ్చిన రంగంలో వారికి శిక్షణ ఇచ్చి పలు ప్రైవేటు రంగాల్లో ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఎస్డీఓ హరికృష్ణ, ఏఎం హరీష్, ట్రైనర్లు శ్రీమన్నారాయణరెడ్డి, కోఆర్డినేటర్ చౌడయ్య, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## ఫ్రీలాన్స్ ఫొటోగ్రాఫర్ షేక్ అబ్దుల్ రషీద్ మృతి బాధాకరం

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



సీనియర్ ఫ్రీలాన్స్ ఫొటోగ్రాఫర్ కమ్ జర్నలిస్టు హాజీ షేక్ అబ్దుల్ రషీద్ (రాయల్ రషీద్) అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని ఆర్డీవో ధర్మ చంద్రారెడ్డి, సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం 5 గంటలకు కడప నగరంలోని రహ్మతుల్లా వీధిలో ఉన్న చాంద్ పీరా గుంబజ్ దర్గా వద్ద ఉన్న అంజదియా మసీదులో అసర్ నమాజ్ తరువాత జనాజ నమాజ్ చేసి చిలకలబావి దగ్గర ఉన్న మద్దె ఖాన్ మస్జీద్‌లో అంత్యక్రియలు నిర్వహిస్తున్నారన్నారు. 60 సంవత్సరాల నుంచి రాయల్ రషీద్ అద్భుతంగా సేవలందించారన్నారు. కార్యక్రమంలో రాయల్ రషీద్ తనయులు కరీముల్లా, షబ్బీర్, జిల్లా ప్రముఖులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

## హక్కుల గురించి తెలుసుకోవాలి

కడప ఏడురోడ్లు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



నగరంలోని కాల్వకట్టపై ఉన్న విశ్వభారతి ఎయిడెడ్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. షా సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కడప నగర అధ్యక్షుల ఆధ్వర్యంలో విద్యార్థులకు మానవ హక్కుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం షా సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కడప నగర అధ్యక్షులు లయన్ పఠాన్ ఖాదర్‌బాషా మాట్లాడుతూ మానవ హక్కుల గురించి ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే తెలుసుకోవాలని తెలిపారు. అప్పుడే సమాజంలో ముందుకు వెళ్లగలరన్నారు. భారతదేశంలో బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రాథమిక అంశం హక్కుల గురించి మా హక్కులు తెలుసుకున్నప్పుడే మనం ఏదైనా సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు షఫీ, అహ్మద్, సలీం, ఎస్ఎండీ రఫీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా 36వ డివిజన్

కడప ఏడురోడ్లు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



సమస్యల వలయంలో 36వ డివిజన్ కొట్టుమిట్టాడుతుండేది. కార్పొ రేటర్‌గా మహ్మద్ రఫీ బాధ్యతలు చేపట్టి నప్పటి నుంచి డివిజన్ సమస్యలపై దృష్టి సారించి దాదాపు డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు నిర్మించి పరిష్కరించారు. ప్రధాన నీటి సమస్య గురించి డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, మేయర్ సురేష్ బాబు దృష్టికి తీసుకెళ్లి అధికారుల సహకారంతో కొత్త పైపులైను ఏర్పాటు చేసి నీటి సమస్యపై పట్టు సాధించి డివిజన్ ప్రజల మన్ననలు పొందుతున్నారు. తాతల కాలం నాటి మురుగు కాలువల స్థానంలో కొత్తవి నిర్మించారు. ఇక ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన వారికి సక్రమంగా అందేలా ప్రత్యేక శ్రద్ధ సారిస్తు న్నారు. డివిజన్ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకా లపై అవ గాహన కల్పిస్తు న్నారు. ఇటు ప్రజలతో మమేకమై ఎప్పటికప్పుడు వారి సమస్యలు తెలుసు కుంటూ అధికారులతో సన్నిహితంగా ఉంటూ వివాద రహితుడిగా అందరి ఆదరాభిమానాలను మహ్మద్ రఫీ పొందుతున్నారు.

## ప్రభుత్వ కళాశాల వసతి గృహాన్ని తనిఖీ చేసిన జడ్జి కవిత

కడప లీగల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

కడప పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లో గల సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ కళాశాల బాలుర వసతి గృహాన్ని మంగళవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ కం, సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.కవిత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించి మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 వివరించారు. విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి విద్యనభ్య సించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అధికారి జయప్రసాద్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి లక్ష్మీనారాయణ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వికలాంగునికి ట్రై స్కూటరు ఇప్పిస్తానన్న డిప్యూటీ సీఎం

కడప ఏడురోడ్లు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



వికలాంగుడైన సయ్యద్ జమీల్ అహ్మద్ తాను ట్రై స్కూటరు కోసం ప్రభు త్వానికి దరఖాస్తు చేసుకున్నానని జాప్యం జరుగుతోందని తనకు ట్రై స్కూటరు వచ్చేందుకు తగిన చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎంను కోరారు. అందుకు స్పందించిన డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా వెంటనే తగిన చర్యలు చేపట్టి ట్రై స్కూటరు అందేలా చేస్తానని హామీ ఇచ్చారు.

## బీసీలకు ఎమ్మెల్సీ సీట్ల కేటాయింపుపై హర్షం



కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

బీసీలకు 11 ఎమ్మెల్సీ సీట్లు కేటా యించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలి పారు. మంగళవారం కడప పాత బస్టాండు వద్ద పూలే విగ్రహానికి పాలాభి షేకం చేశారు. గజమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ సర్కార్ బీసీలకు పెద్ద పీట వేస్తోందని కొనియాడారు. వచ్చే ఏడాది జరగబోయే సాధారణ ఎన్నికల్లో దామాషా ప్రకారం బీసీలకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడు సునీల్ జయంత్, మహిళా అధ్యక్షులు వల్లూరు నారాయణమ్మ, నగర అధ్య క్షులు త్రివిక్రం, రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ, ఉపాధ్యక్షులు కలా సుధాకర్, పస్తం అంజి, మహిళా ఉపాధ్యక్షురాలు జయలక్ష్మమ్మ, గౌరవ సలహాదారులు నారాయణ, శ్రీనివాసులు, ధనలక్ష్మి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంప్‌కు విశేష స్పందన

కడప ఏడురోడ్లు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



నగర పరిధిలోని అగాడివీధి ఎర్రబడి వద్ద వైసీపీ మైనార్టీ నాయకులు సయ్యద్ యూనుస్ ఆధ్వర్యంలో ఫాతిమా మెడికల్ కాలేజీ, ఎర్ర బడి స్కూలు వారితో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. అగాడి చుట్టుపక్కల ప్రజలు ఈ శిబిరంలో పాల్గొని ఫాతిమా కాలేజీ వైద్యుల వద్ద పరీక్షలు నిర్వహించుకున్నారు. అనంతరం రోగులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూనుస్ మాట్లాడుతూ వైద్య శిబిరం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్ఎస్‌యూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ 8వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కడప నగరంలోని శ్రీహరి డిగ్రీ కళాశాలలో మహాసభల లోగోనూ ఆ కళాశాల అధినేత సుబ్బారెడ్డి ఆవి ష్క రించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ నేత 8 సంవ త్సరాల నుంచి అనేక ఉద్యమాలు నిత్యం విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక హోదా, రైల్వే జోన్, దుగ్గరాజపట్నం పోర్టు, కాకినాడ పెట్రో కెమికల్ కాంప్లెక్స్, వైజాగ్-చెన్నై పారిశ్రామిక కారిడార్ నిధుల లోటు భర్తీ, వెనకబడిన జిల్లాలకు, ప్రాంతాలకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ కోసం రెవల్యూషనరీ విద్యార్థి సంఘం అనేక పోరాటాలు చేస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో రెవల్యూషనరీ విద్యార్థి సంఘం రాష్ట్ర 8వ మహాసభలు ఈనెల 26, 27, 28 తేదీల్లో మూడు రోజుల పాటు ఒంగోలు పట్టణంలో సీపీఐ భవన్‌లో జరుగుతున్నాయని నిరుద్యోగులు, యువత, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, నాయకులు కిరణ్ కుమార్ రెడ్డి, సంతోష్, ప్రకాష్, సులేమాన్ పాల్గొన్నారు.

## అక్రమాలకు పాల్పడిన జూ॥ కళాశాలలపై విచారణ జరపాలి

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

ప్రాక్టికల్స్ పేరుతో అక్రమాలకు పాల్పడిన కార్పొరేట్ ప్రైవేటు జూనియర్ కళాశాలలపై విచారణ చేపట్టాలని ఆర్ఐవో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా కార్యదర్శి ఒ.నాగేంద్రబాబు డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం ఇంటర్ ఒకేషనల్ ప్రాక్టికల్స్ జరుగుతున్నాయి. నగరంతో పాటు బద్వేలు, రాయచోటి, రైల్వే కోడూరు, రాజంపేట, పులివెందుల ప్రాంతాల్లో కార్పొరేట్, ప్రైవేట్, ఒకేషనల్, ఎయిడెడ్ కళాశాలల యాజమాన్యం ప్రాక్టికల్స్‌లో అధిక మార్కులు వేస్తామని చెప్పి ఎటువంటి రసీదు ఇవ్వకుండా రూ.1300 నుంచి రూ.2వేల వరకు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి అక్రమంగా వసూలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని తెలిపారు. ఇలాంటి కాలేజీలపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర నాయకులు జగదీష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం ఆగడాలకు కళ్లెం వేయాలి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



వైసీపీ ప్రభుత్వం ఆగడాలకు కళ్లెం వేయాలని, రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని తెదేపా ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్ బాబు అన్నారు. కడప జిల్లా తెదేపా కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిన్నటి దినం కృష్ణా గన్నవరం టీడీపీ కార్యాలయంలో పైకి వైసీపీ గూండాలు వెళ్లి కార్యాలయంలోని ఫర్నీచర్ ధ్వంసం చేసి బయట ఉన్న కారును కాల్చడం చాలా దుర్మార్గమన్నారు. ఈ ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వైసీపీ సర్కారులో ప్రజాస్వామ్యం మంట కలిసి పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ని అరాచకాలు, దుర్మార్గాలు చేస్తున్నా పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. వెంటనే గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి చేసి, కార్లను తగలపెట్టిన వారిని, ఈ ఘటనకు ప్రధాన కారకుడైన ఎమ్మెల్యే వంశీని అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెదేపా నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సీ.ఎస్. నాసర్ అలీ పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం మంట కలిసింది

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



వైసీపీ సర్కారులో ప్రజాస్వామ్యం మంట కలిసిందని, బ్రిటీష్ పాలనను మళ్లీ ఈ ప్రభుత్వంలో చూస్తున్నామని టీడీపీ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షులు ఎం.పి.సురేష్ అన్నారు. జిల్లా తెదేపా కార్యాలయంలో ఆయన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ గతంలో అనేక ప్రభుత్వాలు వచ్చాయి, పోయాయి, కానీ ఎప్పుడూ పార్టీ కార్యాలయాల మీద దాడులు చేసిన ఘటనలు జరగలేదని ఇలాంటి దుర్మార్గమైన పాలన ఎప్పుడూ ప్రజలు చూడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఘటనలు జరుగుతున్నా ప్రేక్షక పాత్ర పోషించడం సిగ్గుచేటన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ గూండాలు చేసి విధ్వంసం సృష్టించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఇందుకు నిదర్శనమన్నారు. తక్షణమే గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ సిటీ ప్రెసిడెంట్ భాస్కర్, టీడీపీ సెక్రటరీ మునిగోవర్దన్‌లు పాల్గొన్నారు.

## సీనియర్ నేషనల్ టెన్నిస్ టోర్నమెంట్ విజయవంతం

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



కడప నగరంలోని ఆఫీసర్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 15 నుంచి 21 వరకు నిర్వహించిన సీనియర్ నేషనల్ టెన్నిస్ టోర్నమెంట్ విజయ వంతంగా ముగిసింది. మంగళవారం స్థానిక ఆఫీసర్స్ క్లబ్‌లో టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ అసోసియేషన్ డైరెక్టర్ జీవా విలియమ్స్, ట్రెజరర్ డా.ఎంసీ వెంకట సుబ్బయ్యల ఆధ్వర్యంలో బహు మతులు ప్రదానం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా దాతలు లేట్ కందుల శివానందరెడ్డి భార్య కందుల రాజేశ్వరమ్మ, అరుణాచలం ఆసుపత్రి అధినేత డా.అరుణ, విజ్డం స్కూల్ ఎండీ సుధీర్‌రెడ్డి, డా.జి.సాయి ప్రసాద్‌రెడ్డి, డా.వి. బ్రహ్మయ్య, ఆఫీసర్స్ క్లబ్ కోశాధికారి జె.కె.వీరభద్రయ్యలు హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. టోర్నమెంట్ నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా నమస్సుమాంజలులు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన వడ్డెరలు

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

వడ్డెర కులస్థుడైన చంద్రగిరి ఏసు రత్నంకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇచ్చినందుకు ఏపీ సీఎం జగన్ మోహన్‌రెడ్డికి వడ్డెర కులస్థులు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం కడప నగరంలోని స్థానిక పాత రిమ్స్ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బత్తల లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి చంద్రగిరి నారా యణ మాట్లాడుతూ వైసీపీకి వడ్డెర కులస్థులు చేసిన కృషిని గుర్తించి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం జరిగిందని కొనియాడారు. రాబోయే రోజుల్లో తమ కులస్థులు జనాభా ప్రాతిపదికన ఏడు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వడ్డెర సంక్షేమసంఘం నాయకులు నాగరాజు, ఆదినారాయణ, సుబ్బరాయుడు, భైరవుడు, డి.శీను, బాలచంద్ర, జి.వెంకట సుబ్బన్న, శ్రీరాములు పాల్గొన్నారు.



## వసంతోత్సవంతో ముగిసిన బ్రహ్మంగారి కళ్యాణోత్సవం

బ్రహ్మంగారి మఠం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



భూత, భవిష్యత్, వర్తమాన కాలజ్ఞాన రచనలతో జనులను జాగృతపరచిన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాలు ఈ నెల 17 నుండి 21వ తారీఖు వరకు వైభవంగా నిర్వహించిన మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం వసంతోత్సవంతో ముగిసినట్లు దేవాదాయ శాఖ సహాయ కమీషనర్, ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ పేర్కొన్నారు. ఈ మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా పూర్వపు మఠాధిపతి స్వర్గీయ వీరబోగ వసంత వెంకటేశ్వర స్వామి వారి కుమారులు పాల్గొనడం జరిగింది. మహా శివరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న వేలాది మంది భక్తులకు మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని, వసంతోత్సవంతో మహా శివరాత్రి బ్రహ్మంగారి కళ్యాణ మహోత్సవాలు ముగిసినట్లు మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. ఈ ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మైదుకూరు రూరల్ సీఐ నరేంద్ర రెడ్డి, ఎస్ఐ విద్యాసాగర్, పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది, ప్రభుత్వ శాఖల అధికారుల పర్యవేక్షణలో మహా శివరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టడంతో ప్రశాంతంగా ముగిశాయి.

## నిషేధిత ప్లాస్టిక్ కవర్ల విక్రయాలపై దాడులు ముమ్మరం చేస్తాం

పులివెందుల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :



పులివెందులలో నిషేధిత ప్లాస్టిక్ కవర్ల విక్రయాలపై దాడులు ముమ్మరం చేస్తామని మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి సూచించారు. మంగళవారం మారుతి థియేటర్ సమీపంలో నిషేధిత ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలు జరుపుతున్న మల్లి దుకాణం, ఇంటిలో మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టరు మురళి, సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహించారు. ఎక్కడ చూసినా నిషేధిత ప్లాస్టిక్ కవర్లు గుట్టలు గుట్టలుగా దర్శనం ఇచ్చాయని, ఏ రూమ్‌లో చూసినా కూడా బ్యాగులకు బ్యాగులు లక్షలు విలువ చేసే నిషేధిత ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ దుకాణం నుండే పట్టణంలోని అన్ని దుకాణాలకు సరఫరా వెళ్తున్నట్లుగా వారికి సమాచారం రావడంతో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమీషనరు నరసింహారెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ఇప్పటికే మూడుచోట్ల కవర్ల విక్రయాలపై దాడులు నిర్వహించి పెద్దఎత్తున నిల్వ చేసిన కవర్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దాడులను నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని, పట్టణంలో మరికొందరి దగ్గర కవర్లు నిల్వ ఉన్నట్లు సమాచారం ఉందని, వాటిపైన దాడులు చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లను నిషేధించినప్పటికీ దుకాణ యజమానులు అమ్ముతూ ఉండడం చాలా బాధాకరం అన్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడటం వలన జరిగే అనర్థాల గురించి తెలిసినప్పటికీ ప్రజల్లో కూడా వాటిని వాడకుండా మార్పు రావాలని తెలిపారు. ఇకపై హోటళ్లు, దుకాణాలు, తోపుడుబండ్లపై ప్లాస్టిక్ కవర్లు కనిపించినా భారీ ఎత్తున జరిమానా విధిస్తామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టరు మురళీ, సచివాలయ శానిటరీ ఇన్స్పెక్టరు లక్ష్మిదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన రాష్ట్ర మానటరింగ్ ఆఫీసర్

నందలూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనీమియా ముక్తి భారత్ ప్రోగ్రాంని పరిశీలించుటకు డాక్టర్ విజయ్ వారి వైద్యబృందం పిహెచ్ సిలను విస్తృత తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా అనీమియా ముక్తిభారత్ ప్రోగ్రాంలో గర్భిణులకు, కౌమారదశ పిల్లలకు ఎఎన్ఎం చేసిన రక్త పరీక్షలను మరలా పరీక్ష చేయడం జరిగింది. అందులో ఎఎన్ఎంకు రక్త పరీక్షలను చేయు విధానంపైన అవగాహన కల్పిస్తూ, రక్తహీనత ఉన్నవారిని ఎలా గుర్తించాలి? వారికి ఎటువంటి చికిత్సను అందించాలి అన్నదానిపైన సిహెచ్ఓలకు ఉన్న పరిజ్ఞానాన్ని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ విజయ్ బృందం కోడూరు, ముక్కావారిపల్లె, ఓబులవారిపల్లె, పుల్లంపేట, వై.కోట, తంబళ్లపల్లి, నందలూరు పిహెచ్‌సిలను సందర్శించడం జరిగింది. అందులో భాగంగా అనీమియా ముక్తిభారత్ అన్నిచోట్ల కంటే నందలూరులో బాగా ఉందని, ప్రసవాల సంఖ్యలో నందలూరు ముందు అడుగులో ఉందని ప్రశంసించారు. నందలూరులో 16251 మందికి పరీక్షలు చేగా అందులో 31 మందికి రక్తహీనత ఉన్నట్లు గుర్తించడం జరిగిందని మండల వైద్యాధికారులు డాక్టర్ సృజనా తెలిపారు. 693 మంది గర్బవతులకు పరీక్షలు చేయగా 24 మందికి రక్తహీనత ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, వారికి చికిత్స ఇవ్వగా అనీమియా సాధారణ స్థాయికి వచ్చిందని డాక్టర్ సృజన తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శేఖర్, ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ, లక్ష్మయ్య, ఎఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలకు బుద్ధి వచ్చేలా ప్రజలకు న్యాయం చేయాలి

ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

చిట్వేలి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పక్కాగా అమలయ్యేలా చూసి ప్రతిపక్షాలకు బుద్ధి వచ్చేవిధంగా చేయాలని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎన్‌విఆర్ కళ్యాణమండపంలో మున్సిపల్ కౌన్సిలర్‌లు, సచివాలయ కన్వీనర్‌లు, వాలంటీర్‌లు, గృహసారథుల అవగాహన సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే బాధ్యత మీదేనన్నారు. ఈ విషయంలో ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని, మేమంతా మీవెంటే ఉంటామని పేర్కొన్నారు. అవసరమైతే ప్రజల కోసం మంచి సలహాలు ఇస్తే ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళతామన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులు మీరేనని వ్యాఖ్యానించారు. జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే జగన్ అనే నినాదాన్ని ప్రజలు మరింత గట్టిగా నమ్మేస్థాయికి ప్రజల కోసం పనిచేయాలని కోరారు. అప్పుడే ముఖ్యమంత్రి కళ సాకారమవుతుందన్నారు. సంక్షేమ పథకాలు అందుకొంటున్న ప్రజలే వైకాపాకు రానున్న ఎన్నికల్లో కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, మండల సచివాలయల కన్వీనర్‌ల ఇన్‌ఛార్జి వడ్డె రమణ, వైకాపా నియోజకవర్గ పరిశీలకులు కృష్ణమూర్తి, మున్సిపల్ కౌన్సిలర్‌లు, ఆర్‌డిసి డైరెక్టర్ గుల్జార్‌బాషా, మాజీ డిసిఎంహెచ్ చైర్మన్ దండు గోపి, వైకాపా బిసి విభాగం రాష్ట్ర నేతలు పసుపులేటి సుధాకర్, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ ఈశ్వరయ్య, కౌన్సిలర్‌లు రమణారెడ్డి, సూరి, నవీన్, పెంచలయ్యనాయుడు, న్యామతుల్లా, విష్ణువర్ధన్‌నాయక్ పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు రూ.1.50లక్షలు చెక్కును అందజేసిన ముక్కా సాయివికాస్‌రెడ్డి

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం చెలంపాలెం గ్రామంలో గత 20 రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా విజేతగా నిలిచిన సుకుమార్ జట్టుకు రూ.1.50లక్షలు, ట్రోఫీ, రన్నర్‌గా నిలిచిన చంద్ర జట్టుకు రూ.50వేలు, ట్రోఫీని ముక్కా ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానందరెడ్డి కుమారుడు రాష్ట్ర వైసీపీ యువజన ప్రధాన కార్యదర్శి ముక్కా సాయివికాస్‌రెడ్డి మంగళవారం అందజేశారు. ఈ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక సేవ కార్యక్రమాలతో పాటు సమాజ సేవకు తన వంతు కృషి చేస్తున్నట్లు వారిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు భరత్‌కుమార్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితర క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## మోటారు బైకుకు నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు

– కేసు నమోదు

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం జీవీ పురం పంచాయతీలో ఉన్న పెద్ది నాగరాజు ఇంట్లో ఉన్న బైకును అర్ధరాత్రి సమయంలో రైస్ మిల్లు వద్ద గుర్తు తెలియని వ్యక్తులు బైకుపై పెట్రోలు పోసి నిప్పు అంటించడంతో ఓబులవారిపల్లె పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఓబులవారిపల్లె పోలీసులు తెలిపారు. గ్రామాల్లో పాతకక్షలపై పోలీసులు ఉక్కుపాదం మోపాలి గ్రామాల్లో విష సంస్కృతికి స్వస్తి పలికి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు ఇటువంటి వారిని, గొడవలకు పురిగొల్పే వారిని ఆరా తీసి చట్టపరమైన చర్యలు తీసుకొని వారిపై ఉక్కు పాదం మోపి గ్రామాల్లో శాంతి భద్రతలు కాపాడాలని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా క్రికెట్ ఆడుకుంటూ చిన్న పిల్లలు ఇదే గ్రామంలో ఒక వ్యక్తిపై పెట్రోలు పోసి నిప్పంటించడంతో మృతి చెందాడు. తద్వారా తుపాకి కాల్పుల వరకు వచ్చి మరో వ్యక్తి బలి కావడం ఇప్పటికీ ఆ ముద్దాయి జైలు జీవితం గడుపుతున్నాడు. ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :



ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా ప్రభుత్వ ధ్యేయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం పులివెందులలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో అన్నివర్గాల ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నారన్నారు. ప్రజల సమస్యలు విన్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించాలన్నారు.

## విద్యార్థినులతో ఎంఇఒ

పుల్లంపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



పుల్లంపేట మండలం రామక్కపల్లె మండల ప్రజా పరిషత్ ఎలిమెంటరి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులతో కలిసి ఎంఇఒ రంగనాథయ్య భోజనం చేయడం జరిగింది. రామక్కపల్లెలో ఐదో తరగతి విద్యార్థులకు ఇంగ్లీషు రీడింగ్, వర్క్‌బుక్ కరెక్షన్ విషయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండిఎం టెస్టింగ్ అనంతంపల్లె జడ్‌పి హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు, టీచర్లతో కలిసి పర్యవేక్షించినట్లు ఆయన పంపిన ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈ-పంట, ఈ-కెవైసీ రైతులకు తప్పనిసరి

– ఎంఏవో కల్లూరి చంద్రమోహన్ రెడ్డి

బద్వేలు రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :

మండల పరిధిలోని రైతులకు ఈ-క్రాప్ ఈ-కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని, ఎందుకంటే రైతులకు అన్ని గుర్తింపు రాయితీలు ఈ-పంట నమోదు తప్పనిసరిగా చేయించుకుంటేనే వర్తిస్తాయని, పురుగులు, తెగుళ్ళ ఉధృతి ఎక్కువ కాకుండా సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో ఉన్న గ్రామ వ్యవసాయ అధికారులతో కలిసి మందులను పిచికారి చేయాలని, అప్పుడే పురుగులు తొలగి పంట నాణ్యత పెరుగుతుందన్నారు. పురగు మందులు కొన్న వెంటనే బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని, ఏవైనా సమస్యలు వస్తే వెంటనే దగ్గరలో ఉన్న ఆర్బీకే వద్దగానీ, తమను గానీ సంప్రదించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్యతో పాటు మండలాలలోని రైతు భరోసా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలోనే బిసిలకు పెద్దపీట

ఓబీసీ 60శాతం కేటాయించడం చారిత్రాత్మకం

అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్

రాయచోటి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



పాలన వ్యవస్థలో కీలకమైన చట్టసభలలో దేశంలోనే తొలిసారిగా 60% ఎమ్మెల్సీ సీట్లు బీసీలకు కేటాయించటం చారిత్రాత్మకమైన రాజకీయ విధాన నిర్ణయమని అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ పేర్కొన్నారు.మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బీసీ, ఎస్సీ ఎస్టీ , మీాజ సీట్ల కేటాయింపులో 80% అవకాశం కల్పించడం న్యాయమైన, సాహసోపేతమైన రాజకీయ నిర్ణయమని, గతంలోనూ రాజ్యసభలో సైతం బీసీలకు 50% సీట్లు కేటాయించడం సామాజికబి బిన్యాయ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని దీనికి సీఎం వైఎస్ జగన్ గారికి ఆంధ్ర ప్రదేశ్ బిసిల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నదన్నారు. నేటి వరకు చట్టసభల్లో అడుగుపెట్టినటువంటి ఎంబీసీ , వడ్డెర సామాజిక వర్గానికి చెందిన చంద్రగిరి ఏసురత్నంకు, శ్రీకాకుళం జిల్లా నుండి రామారావుకు ఎమ్మెల్సీ కేటాయించడం హర్షణీయమని అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ పేర్కొన్నారు. ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యేటువంటి బీసీ మీాజలు బిసిల సమస్యల పరిష్కారానికి బీసీల ఆకాంక్షలు, హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు ఆనాడూ ఎన్ టి రామారావు గారు బిసిలను న్యాయం చేశాడు ఈనాడు అంతకుమించి బీసీలకు పెద్దపీట వేసింది సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు అనాడు ఎన్ టి ఆర్ ను బిసిలు గుండెల్లో పెట్టుకున్నారు ఈనాడు అంతకుమించి బీసీలకు పెద్దపీట వేసిన జగన్ అన్నను బిసిలు గుండెల్లో పెట్టుకుంటారు బీసీలకు ఇంత పెద్దపీట వేసిన జగన్ మోహన్ రెడ్డి గారిని ఎప్పటి మరిచిపోయారు అన్నారు. విజయభాస్కర్, సర్పంచ్ ఈస్వరయ్య వైఎస్ఆర్ సీపీ నాయకులు శంకర్ యాదవ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మాతృభాషా దినోత్సవం

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



బద్దెన కళాపీఠం ఆధ్వర్యంలో మంగళవారం గౌతమ్ జూనియర్ కళాశాల నందు ప్రపంచ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన బద్దెన కళాపీఠం అధ్యక్షులు గంగసాని సాంబశివా రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనాన్ని, తీయదనాన్ని, దాని యొక్క ఔన్నత్యాన్ని గురించి తెలుగు ప్రజలు ఎల్ల పుడు ఆదరించాలని, దాని యొక్క విశిష్టతను, ప్రాధాన్యతను పెంచాలని వారు తెలియజేశారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు సుమతీ శతకం యొక్క ప్రాధాన్యత గురించి వివరించి, వారికి పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.రవి కుమార్ రెడ్డి, తెలుగు అధ్యాపకులు సుధాకర్ రెడ్డి మరియు వెంకట సుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, కృష్ణ, విజయకుమార్ రెడ్డి, శివరామిరెడ్డి, షావలీ ఖాన్, సుబ్బరాయుడు మరియు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు పథకాలపై కళాజాత

చిట్వేలి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



చిట్వేలి మండల పరిధిలోని నిగిరిపాడు ఆంధ్రప్రగతి గ్రామీణబాయ్యంకు మేనేజర్ వెంకటసాయికృష్ణ ఆధ్వర్యంలో నాబార్డు వారి సౌజన్యంతో బ్యాంకు పథకాలపై కళాజాత నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళవారం నగిరిపాడు బ్రాంచ్ పరిధిలోని నేతివారిపల్లె గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సును నిర్వమించారు. బ్యాంకులో ఉన్నటువంటి స్కీమ్స్, పథకాలు, రుణాలు, ఇన్సూరెన్స్, లోన్లు తదితర అంశాలపై ఫోక్ ఆర్గనైజేషన్ కళాజాత బృందంవారిచే మాటల, పాటల, మ్యాజిక్‌షో రూపంలో గ్రామ ప్రజలకు చక్కగా తెలియపరిచారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, బ్యాంకు సిబ్బంది, కళాజాత బృందం పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది

గన్నవరం దాడులు, పట్టాభి విషయాన్ని తీవ్రంగా ఖండించిన మండిపల్లి రాముడు

రాయచోటి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



రాష్ట్రంలో దుశ్శాసన పాలన కొనసాగుతోందని, ఇటీవల రాష్ట్రంలో జరుగుతున్న లోకేష్ పాదయాత్రతో టిడిపికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని వైసిపి అరాచకాలను సృష్టిస్తూ టిడిపి నాయకులు కార్యకర్తలు పైన దాడులు చేస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారన్నారు. ఇందులో భాగంగానే గన్నవరంలో వైసిపి శక్తులు టిడిపి కార్యాలయం పై దాడులకు పాల్పడి, పట్టాభి వాహనాన్ని తగలబెట్టడాన్ని రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా? అని ధ్వజమెత్తారు. ఇంత జరుగుతున్న శాంతిభద్రతలను కాపాడి, రక్షణ కల్పించాల్సిన పోలీసులే ప్రేక్షక పాత్ర వహిస్తుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తక్షణమే పోలీసులు దీనిపైన స్పందించి దాడులకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి తీవ్రంగా శిక్షించాలని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి అదృశ్యమైన 24 గంటల తరువాత మీడియా హాజరుపరచిన పోలీసులను చూస్తే అనుమానం కలుగుతోందని, పట్టాభి అసలు నిన్నటి నుండి వైసీపీ గుండాల కస్టడీలో ఉన్నారా ? లేక పోలుసుల కస్టడీలో ఉన్నారా అనేది పోలీసులు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రజలు ప్రభుత్వం పైన తిరగబడే పరిస్థితులు వస్తాయని, ప్రజలు కట్టే పన్నుల ద్వారా పోలీసులు జీతాలు తీసుకుంటూ ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదన్నారు. గన్నవరంలో టిడిపి కార్యాలయం, కార్యకర్తలపై జరిగిన దాడులను మేధావులు, ప్రజా సంఘాలు ఖండించాలని, ఈ ఘటనపై గవర్నర్ వెంటనే స్పందించి, చర్యలు తీసుకుని రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాలని డిమాండ్ చేశారు.

## పేన్నపేరూరు విఆర్ఏ విజయశాంతి సస్పెండ్

ఒంటిమిట్ట పిబ్రవరి 21 ప్రబాతవార్త:

మండలంలోని పేన్న పేరూరు విఆర్ఏ విజయశాం తిని ఒంటిమిట్ట తహసిల్దార్ శ్రీనివాసులరెడ్డి సస్పెండ్ చేశారు.నాలుగు రోజులక్రితం పేన్నపేరూరు ప్రాంతంలోని ఓబులేసు కోనలోని ప్రభుత్వ భూములను కబ్జ చేశారని పలువురు ఫిర్యాదు చేయడంతో కడపఆర్డీవో ధర్మాచంద్రారెడ్డి పరిశీలనకు వెళ్లారు.ఈ సమయంలో విఆర్ఏ కుటుంబసభ్యులు తాము కబ్జా చేసిన భూమిలో మొక్కలు నాటుతున్నారు. ఆది గమనించిన ఆర్డీవో వారిని మందలించారు. ఆర్డీవో ఆదేశాల మేరకు విఆర్ఏను తహసిల్దార్ శ్రీనివాసులరెడ్డి సస్పెండ్ చేశారు.

## ఏఐసీసీ ప్రతినిధిగా తులసిరెడ్డి

వేంపల్లె, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :



అఖిలభారత కాంగ్రెస్ కమిటి (ఏఐసీసీ) దేశవ్యాప్తంగా ఏఐసీసీ ప్రతినిధుల జాబితాను విడుదల చేసింది. ఇందులో ఏపీ నుండి 45మందిని ఎంపిక చేసింది. 20మందిని కోఆప్షన్ సభ్యులుగా ఏఐసీసీ ఎంపిక చేసింది. ఇందులో కడప జిల్లా నుండి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, కమలమ్మ, గుండ్లకుంట శ్రీరాములు ఏఐసీసీ ప్రతినిధులుగా ఎన్నికయ్యారు.

## పల్లెపల్లెనా విషజ్వరాలు.. మంచం పట్టిన పేషెంట్లు!!

ఆసుపత్రికి పరిమితమైన వైద్యాధికారులు : దోమల నివారణ అంతం మాత్రమే

పెదవి విరపని మండల అభివృద్ధి అధికారి

చిట్వేలి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త




ఉధృతంగా పెరుగుతున్న దోమలతోను, పగలు తీవ్రమైన ఎండ, రాత్రి చలి వాతావరణ ప్రతికూల పరిస్థితులతోనూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో విషజ్వరాలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. ముఖ్యంగా స్కూలుకు వెళ్లే పిల్లల్లో ప్రతి ఇంటిలోనూ జ్వరంతో బాధపడుతున్న వారున్నారు. తీవ్రమైన ఒళ్లు నొప్పులు, కాళ్లు నొప్పులు, కళ్లు వాపు, కడుపునొప్పి తదితర లక్షణాలు జ్వర బాధితులలో కనిపిస్తున్నాయి. వారం రోజులు పాటు జ్వరాలు తగ్గకపోవడంతో లేనివారు మండల పరిధిలో ఆర్ఎంపిలు చుట్టూ, ఉన్నవారు పెద్ద ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. గ్రామ పరిధిలో ఆశావర్కర్‌లు, ఎఎన్ఎంలు విధులు నిర్వహిస్తున్నప్పటికీ జ్వర బాధితులను గుర్తించడం లేదని విమర్శలు గుప్పుమంటున్నాయి. కొన్ని గ్రామాల్లో అయితే ఎఎన్ఎంల రాకపోక ఎవరికి తెలియడంలేదు. కాగా మండలవ్యాప్తంగా ఆరోగ్య కార్యకర్తలు, ఎఎన్ఎంల పనితీరును పరిశీలించాల్సిన ఆరోగ్య అధికారులు తమ ఇష్టానురీతిలో కారులో షికారు చేస్తున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి. ప్రాథమిక ఆసుపత్రిలో ఉన్నటువంటి ఇద్దరు వైద్యులు ఆసుపత్రికే పరిమితమవుతున్నారు. పల్లెల్లో క్యాంపులు నిర్వహించడం అనారోగ్య బాధితులను గుర్తించకపోవడం గమనార్హం. దీనికి తగ్గట్టే అన్ని పంచాయతిల్లో గ్రామ ప్రతినిధులు దోమల నివారణకు చేపట్టాల్సిన చర్యలను తీసుకోకపోవడం, మా దగ్గర నిధులు ఎక్కడున్నాయంటూ..?? మాట్లాడడం ప్రజలకు నిరాశ మిగులుస్తూ ఉంది.!! కాగా మండల పరిషత్ మీటింగుల్లో మాత్రం ప్రాథమిక ఆరోగ్యశాఖ పరిధిలో గ్రామాల్లో బ్లీచింగ్, పరిశుభ్రతకై మా దగ్గర నిధులు ఉన్నాయంటూ ఆరోగ్య అధికారులు వెల్లడించినప్పటికీ వాస్తవంలో ఆ తీరు కనబడడం లేదు. ఏది ఏమైనా ఆరోగ్యమే మహాభాగ్యం అన్న వాస్తవాన్ని గుర్తించి వైద్య అధికారులు విస్తృతంగా గ్రామాల్లో పర్యటించి విషజ్వరాలతో ఇబ్బంది పడుతున్నవారికి తగిన వైద్యం, సూచనలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. మండల అభివృద్ధి అధికారి కూడా ఆఫీసులకు అంకితం కాక గ్రామాల పరిశుభ్రత విషయంలో గ్రామ కార్యదర్శుల మాటలే వాస్తవాలని నమ్మక, గ్రామాల్లో పర్యటించాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## లక్కిరెడ్డిపల్లె గంగమ్మ జాతర దృశ్యాలు











## భూ కబ్జాలకు నిలయంగా అటవీ భూమినా లేదా ప్రభుత్వ భూమినా

– అటవీ భూమి 1199.60 ఎకరాలు విస్తీర్ణం

– ప్రభుత్వ భూమి 116.20 ఎకరాలు విస్తీర్ణం

సిద్ధవటం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:



మండలంలోని పెద్దపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 937 లో 1689.60 ఎకరాల విస్తీర్ణం కలదు. కాలక్రమేనా భూ పంపిణీలో భాగంగా అస్సైన్‌మెంట్ కమిటీ మేరకు సదరు సర్వే నెంబరు నుంచి కొత్త సర్వే నెంబర్ల వారీగా విస్తీర్ణం ఏర్పాటు చేసి లబ్ధిదారులకు భూప పంపిణీ చేయడం జరిగింది. కొత్తగా రాష్ట్రం ఏర్పాటు జరిగి రాజధాని ఏర్పాటు చేసే నిమిత్తం రాజధాని భూమి కొరకు అక్కడ అటవీశాఖకు చెందిన భూములను తీసుకోవడం వలన సదరు భూమిని భర్తీ చేసేందుకు సిద్ధవటం మండలంలోని పెద్దపల్లె గ్రామం సర్వే నెంబరు 937లో 1199.60 ఎకరాల విస్తీర్ణం గతంలో అటవీ శాఖకు కేటాయించడం జరిగింది. ఇదే సర్వే నెంబర్ 116.20 ఎకరాలు ప్రభుత్వ భూమి కొండగా ఉంది. ఇదే అదునుగా భావించిన భూ బకాసురులు నిత్యం భూ కబ్జాలకు పాల్పడుతూ స్థానికులు స్థానికేతరులు ప్రభుత్వ భూమిని తమ ఆధీనంలోకి తెచ్చుకుంటున్నా రెవెన్యూ అధికారులు అటవీ శాఖకు చెందిన అధికారులు చోద్యం చూస్తూ తమ పరిధిలోకి రాదంటూ హద్దులు ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామని కాలయాపన చేస్తుండడం భూ బకాసరులుకు వరంగా మారింది. ఇప్పటికే భూ పంపిణీ జరుగుతుందనే భావనతో వందల సంఖ్యలో దరఖాస్తులు అర్జీదారులు చేసుకోవడం జరిగింది. రెవెన్యూ అధికారులు అటవీ శాఖకు చెందదిన అధికారులకు సమన్వయ లోపం వల్ల రోజులు జరుగుతున్నా ప్రభుత్వ అధికారులు బదిలీపై వెళ్తూ సమస్య పరిష్కారం కాకుండా పోయిందని ఇప్పటికైనా రెవెన్యూ, అటవీశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటే తప్ప భూ కబ్జాలు ఆగేటట్లు లేవని మాధవరం, పెద్దపల్లి గ్రామ పంచాయతీలోని ప్రజలు కోరుకుంటున్నారు.